
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 11, అక్టోబర్ 2025 16 పేజీలు



## అమ్మ నన్ను క్షమించు

ప్రపంచంలో తల్లిని ఏ కొడుకూ కొట్టాలనుకోడు..

వీడియో వైరల్ కావడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుంటున్నా...!!

నన్ను బాధ పెట్టినట్టు నా భార్య పిల్లల్ని బాధ పెట్టకు...

ఆత్మహత్యకు ముందు చేసిన వీడియో వైరల్

బీబీనగర్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:

2లో...



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు అవసరమున్న సమయంలో రుణాలను తీసుకోవడం సర్వసాధారణం. తీసుకున్న రుణాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం తిరిగి రైతులు, చేనేత కార్మికులు తదితరులు చెల్లిస్తుంటారు. రుణాలు తీసుకోవడము అవసరానికి ఉపయోగించుకొని అనుకున్న సమయంలో తిరిగి చెల్లించటము జరుగుతుంది. ఈ నేపథ్యంలోనే చేనేత కార్మికులకు సంబంధించి తీసుకున్న లక్ష రూపాయల లోపు రుణం మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించి అమలు చేయకపోవడంతో చేనేత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అమలుకు నోచని రుణమాఫీ



- జి ఓ కే పరిమితమైన రుణమాఫీ
- వెంటనే మాఫీ చేయాలని డిమాండ్
- ఆదేశాలు రాలేదంటున్న అధికారులు

2 లో..

## మాఫీ కోసం చేనేత కార్మికుల ఎదురుచూపులు

సంవత్సరం క్రితం లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వము హామీ ఇవ్వగా రైతులు ఎంతో సంతోషపడ్డారు. ఇంతవరకు అమలుకు నోచుకోకపోవడంతో ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వము హామీలు ఇవ్వడానికే సరిపోతుంది తప్ప అమలులో నిరక్ష్యం చేస్తుందని పలువురు చేనేత కార్మికులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వము మాఫీ చేస్తామని ఆశ చూపటంతో చేనేత కార్మికులు తీసుకున్న రుణాన్ని చెల్లించకుండా ఎదురుచూస్తున్నారు. వడ్డీ పెరుగుతుంది. ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి చేనేత కార్మికులకు ఏర్పడింది.

రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత సంవత్సరం సెప్టెంబర్ 9న హైదరాబాదులో జాతీయ చేనేత సాంకేతిక సంస్థ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రకటించారు. 13 మాసాలు గడుస్తున్న ఇచ్చిన హామీ మాత్రం అమలు జరగలేదని చేనేత కార్మికులు అంటున్నారు. ఏడు మాసాల క్రితం అసలు, వడ్డీ కలుపుకొని లక్ష రూపాయల లోపు ఉన్న వ్యక్తిగత చేనేత రుణాలను మాఫీ చేస్తూ జీవో నెంబర్ 56ను





2 లో..

# పేరూరు వంతెన తాత్కాలిక పునరుద్ధరణకు అంచనాలు రూపొందించాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 10: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తెగిపోయిన అనుమల మండలం పేరూరు వంతెన తాత్కాలిక పునరుద్ధరణకు అంచనాలు రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డితో కలిసి పేరూరు గ్రామ శివారులో తెగిపోయిన వంతెనను పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులు, గ్రామస్తులతో వివరాలను అడిగి తెలుసుకున్న తర్వాత కలెక్టర్ మాట్లాడుతూ వంతెన తెగిపోవడం వల్ల ప్రజల రవాణాకు,రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తక్షణమే తాత్కాలిక చర్యలు చేపట్టాలని, ఇందులో భాగంగా పేరూరు వంతెనకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టేందుకు అంచనాలు రూపొందించాలని, అలాగే శాశ్వత ప్రాతిపదికన హై లెవెల్ బ్రిడ్జి

# అమాత్యుల పర్యటనతోనైనా.. నిధుల గ్రహణం వీడేనా?







- సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కటకట
- పరిహారం కోసం భూ నిర్వాసితులు ఎదురుచూపులు
- ముందుకు కదలని భూసేకరణ పనులు
- నత్త నడకగా సాగుతున్న సాగునీటి కాలువల మరమ్మతులు
- ఆగుతూ.. సాగుతున్న సాగునీటి ప్రాజెక్టులు
- అడుగులు తీసి అడుగు వేయలేనంత అధ్వానంగా బీటీ రోడ్లు
- అవస్థల పాలవుతున్న పల్లె ప్రచారం
- కోట్లల్లో నిలిచిపోయిన రైతుల బోనస్
- హమాలి చార్జీల బకాయిలకు మోక్షం లభించేనా
- ఆరేళ్లుగా ఆగిన మిల్లర్ చార్జీల బకాయిలు
- నేడు జిల్లాలో పర్యటించనున్న మంత్రులు ఉత్తం, అడ్లూరి లక్ష్మణ్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి

2వ పేజీలో...

భువనగిరి, అక్టోబర్ 10 ప్రభాతవార్త: ఆమాత్యుల పర్యటనతోనైనా ,నిధుల కటకట వీడుతుందా..? అనే ప్రశ్న నేడు జిల్లావాసుల నోట ప్రతి చోట వినిపిస్తోంది. గత కొన్నేళ్లుగా సాగునీటి ప్రాజెక్టులు, భూసేకరణ పరిహారం, రైతుల బోనస్‌లు, మిల్లర్ చార్జీలు, హమాలి

## అమలుకు నోచని రుణమాఫీ

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రభుత్వం జారీ చేసింది. 202526 బడ్జెట్ నుంచి 33 కోట్లు మంజూరు చేస్తూ నాలుగు నెలల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. హ్యాండ్లూమ్, టెక్స్టైల్ ఆ పెరల్ ఎక్స్పోర్ట్ పార్క్సుల కమిషనర్ కు నిధులను విడుదల చేసి వల్లబ్ధిదారులకు చెల్లించేందుకు అధికారాలు ఇచ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 2017 ఏప్రిల్ ఒకటి నుంచి 2024 మార్చి 31 వరకు చేనేత కార్మికులు తీసుకున్న రుణాలను మాఫీ చేయనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,380 మంది చేనేత కార్మికులు, నల్లగొండ సూర్యాపేట జిల్లాల్లో 423 మంది చేనేత కార్మికులకు రుణమాఫీ జరగాల్సి ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 2,803 మంది చేనేత కార్మికులకు రుణమాఫీ జరగాల్సి ఉంది. ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదని సంబంధిత శాఖ అధికారులు పేర్కొంటున్నారు. లక్ష రూపాయల లోపు రుణాలు తీసుకున్న చేనేత కార్మికుల జాబితాను ఆగస్టు మాసంలోనే రాష్ట్రస్థాయి కమిటీకి పంపించినట్లు ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే కార్మికుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని అధికారులు అంటున్నారు. సంవత్సర కాలంగా ఎదురుచూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం చొరవ తీసుకొని రుణమాఫీ జరిగేందుకు చర్యలు తీసుకోవాలని చేనేత కార్మికులు కోరుతున్నారు. రాష్ట్రస్థాయి కమిటీ ఆమోదించకపోవడంతో రుణమాఫీ అమలులో ఆలస్యం జరుగుతున్నట్లు తెలుస్తుంది. పలు జిల్లాల నుంచి జాబితాలు రాష్ట్ర స్థాయి కమిటీకి అందకపోవడంతో రుణమాఫీ అమలు ఆలస్యం అవుతుందని తెలుస్తుంది. ఆయా జిల్లాల పరిధిలో చేనేత కార్మికులు తీసుకున్న రుణాల వివరాలను చేనేత ,జౌళి శాఖ ఏడీలు బ్యాంకులవారీగా జాబితాలను తయారు చేసి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి కమిటీలు సభ్యులుగా ఉన్న డిసిసిబి, సీఈవో, చేనేత శాఖ ఆర్డిడి, లీడ్ బ్యాంకు మేనేజర్, నాబార్డ్ డీజీఎం, పరిశ్రమల శాఖ జీఎం, జిల్లా సహకార అధికారులు ఆమోదించారు. ఆ తర్వాత ఆగస్టులో చేనేత కార్మికుల అర్హుల జాబితాలను రాష్ట్రస్థాయి కమిటీకి పంపించారు. ఇది ఇలా ఉండగా లక్ష రూపాయల కంటే ఎక్కువ రుణాలు తీసుకున్న చేనేత కార్మికులు పై మొత్తాన్ని జులై నెలాఖరులోపు చెల్లిస్తే వారందరికీ రుణమాఫీ వర్తిస్తుందని చెప్పడంతో అప్పులు తెచ్చి రుణాలు చెల్లించారు. రుణమాఫీ అమలు చేయకపోవడంతో కార్మికుల ఖాతాలో నుంచి వడ్డీ కట్ చేస్తున్నారని చేనేత కార్మికులు అంటున్నారు. వడ్డీలు చెల్లించక తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా ప్రస్తుత పరిస్థితుల్లో చేనేత కార్మికుల వృత్తి భారంగా పరిణమించింది. చేనేత వస్త్రాలకు అంతగా ప్రాధాన్యత లభించడం లేదు. రెడీమేడ్ దుస్తులకు ప్రాధాన్యత పెరగడంతో చేనేత కార్మికులు తయారు చేస్తున్న వస్త్రాలకు డిమాండ్ తగ్గుతుంది. ఈ క్రమంలో ఇబ్బందుల్లో ఉన్న చేనేత కార్మికులకు రుణాలు మాఫీ చేయాలని ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించాలని పలువురు చేనేత కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రస్తుతము బ్రేక్ పడింది. ఎన్నికల కోడ్ కూడా అమలు జరగదు. ఈ మేరకు ఎన్నికల సంఘం కోడ్ ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో చేనేత కార్మికుల రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించాలని పలువురు కోరుతున్నారు.

## అమాత్యుల పర్యటన తోనైనా నిధుల గ్రహణం వీడేనా?

**(మొదటి పేజీ తరువాయి..)**

**ఆగుతూ ..సాగుతున్న సాగునీటి ప్రాజెక్టులు..**

జిల్లాలోని ముఖ్యమైన సాగునీటి ప్రాజెక్టులు నిధుల లేమితో ఆగుతూ సాగుతున్నట్లు కనిపిస్తుంది . సాగునీటి వనరులు లేక ఎడారిగా మారిన బీడు భూములను సస్యశ్యామలంగా తీర్చిదిద్దాలమే మహోన్నత లక్ష్యముతో సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పనకు శ్రీకారం చుట్టిన నిధులలేమి సమస్య ఏళ్ల తరబడి వెంటాడుతుండడంతో సాగునీటి కాలువలన్నీ సకాలంలో పూర్తి చేసుకోవడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సాగునీటి వనరులకు పెద్ద దిక్కుమారిన గంధ మల్ల రిజర్వాయర్ నిర్మాణంతోపాటు పునాది గాని పిల్లాయిపల్లి ధర్మారెడ్డి పల్లి జైనపల్లి కెనాల్ దేవాదుల ప్యాకేజీ 7 కింద దేవాదుల ఏ ఆర్ ఎం సి ప్రాజెక్ట్ కాళేశ్వరం ప్యాకేజీ 15 ఒంగోలు బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మించ తలపెట్టిన సాగునీటి కాలువల మరమ్మతుల పనులు నిధులలేమితో ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదు ప్రధానంగా ఈ కాలువల నిర్మాణాల్లో భూములు కోల్పోయే నిర్వాసితులకు సైతం సకాలంలో పరిహారం చెల్లింపులు నోచుకోకుండా పోతుండడంతో భూసేకరణ పనులు సైతం అర్ధాంతరంగా ఆగిపోవాల్సిన దుస్థితి నెలకొన్నది. జిల్లాలో ప్రస్తుతం సుమారుగా 775 కోట్ల నిధులతో సాగునీటి వలలో పనులు ముందుకు సాగుతున్నాయి వీటి కింద చేపట్టే ప్రాజెక్టుల నిర్మాణా పనులతో పాటు కాలువల తవ్వకాల్లో భూములు కోల్పోయే బాధిత రైతు కుటుంబాలకు సైతం పరిహారం చెల్లింపులకు నిధుల కటకట వేధిస్తుంది.

**వామ్మో ఇవి రహదారులేనా...!**

యాదాద్రి భువనగిరి జిల్లాలో పలు మండలాల పరిధిలో అడుగులు లోతు అడుగులు వేయలేనంత అధ్వానంగా బీటీ రోడ్లు తయారు అయ్యాయి. ప్రధానంగా రాయగిరి వయా ఆత్మకూరు మీదుగా మోత్కూర్ కి వెళ్లే బీటీ రోడ్డు తుక్కాపురం మోత్కూరు గ్రామాల మధ్య పరమ చెత్తగా మారిన ఏడు కిలోమీటర్ల రోడ్డును పక్క మరమ్మతులు చేపట్టడానికి ఏడేళ్ల గడిచిపోతున్న నేటికీ పూర్తిస్థాయిలో మరమ్మతులు నోచుకోకుండా పోవడంతో ఈ రోడ్డున ప్రయాణం చేసే ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. జిల్లా పరిధిలోని గుండాల మండలంలో జామ చెట్ల బావి క్రాస్ రోడ్ నుంచి తుర్కలశాపురం, గుండాల క్రాస్ రోడ్ నుంచి వయా గంగాపురం మీదుగా సూర్యాపేట జనగామ క్రాస్ రోడ్డు వరకు, సీతారాంపురం క్రాస్ రోడ్ నుంచి వయా మరిపడిగ మీదుగా సూర్యాపేట జనగామ క్రాస్ రోడ్ వరకు, సీతారాంపురం గ్రామం నుంచి వయా వెల్మజాల మీదుగా కొమ్మాయిపల్లి గ్రామం వరకు వెళ్లే రోడ్లన్నీ మోకాళ్ళ లోతు గుంతలు ఏర్పడి ప్రయాణికులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ ప్రయాణం చేయాల్సిన దుస్థితి క్షేత్రస్థాయిలో నెలకొన్నది. ఇదే పరిస్థితి ఆలేరు, మోటకొండూర్, రామన్నపేట ,ఆత్మకూరు ,మోత్కూరు ,వలిగొండ తదితర మండలాల పరిధిలోని ప్రధాన రోడ్లు సైతం గుంతలు ఏర్పడి మరమ్మతులు నోచుకోక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

**బోనస్ చెల్లింపుల కోసం తప్పని నిరీక్షణ..**

గత యాసంగి సీజన్లో ప్రభుత్వ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న ధాన్యాన్ని అమ్ముకున్న రైతులకు ఉమ్మడి జిల్లా నల్గొండ జిల్లా పరిధిలో సుమారుగా 64 కోట్ల బోనస్ బకాయిలు చెల్లించాల్సి ఉంది.

**8 ఏళ్లుగా అడ్రస్ లేని అమాలి చార్జీలు..**

2017 ...18 రబీ , ఖరీఫ్ సీజన్ నుంచి మొదలుకొని నేటి వరకు ఏ ఒక్క రైతుకు అమాలి ఛార్జీలు చెల్లించిన దాఖలాలు లేవు. గత ఆరేళ్లుగా రైస్ మిల్లర్లకు చెల్లించాల్సిన మిల్లర్ చార్జీలను సైతం చెల్లింపులు నోచుకోకుండా పోయాయి. కనీసం జిల్లాలో రైస్ మిల్లుల నుంచి సిఎంఆర్ ఎగుమతి చేయడానికి గోదాములు సౌకర్యం లేకపోవడంతో రైస్ బిల్లుల్లోనే బియ్యం నిల్వలు పేరకపోతున్న సంఘటనలు సైతం లేకపోలేదు.

# విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలి

**నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**హెచ్చరిక**

**నల్గొండ రూరల్ అక్టోబర్ 10, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఎస్ఎల్బీసీ కాలనీలోని మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు సరిపోయినన్ని నిధులు మంజూరు చేసినప్పటికీ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో సరైన వసతులు లేని కారణంగా పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం



చేశారు. వెంటనే అవసరమైన అన్ని వసతులు కల్పించాలని, లేనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఈ సమస్య పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్డీవోలు వారి పరిధిలోని రెసిడెన్షియల్ పాఠ శాలలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని, ఎక్కడైనా సౌకర్యాలు లోపించి నట్లయితే తక్షణమే సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాల్స్ ద్వారా సౌకర్యాలు కల్పించడమే కాకుండా, భవిష్యత్తులో పొరపాట్లు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట నల్గొండ ఆర్డిఒ వై .అశోక్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు ఉన్నారు.

## పేరూరు వంతెన తాత్కాలిక పునరుద్ధరణకు అంచనాలు రూపొందించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అనంతరం హాలియా తహసిల్దార్ కార్యాలయంలో ఇదే విషయంపై మరోసారి ఎమ్మెల్యేతో కలెక్టర్ చర్చించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాత్కాలిక వంతెనకు తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి సూచించారు. అదే విధంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. ఆయన వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేందర్,డి ఈ సతీష్,ఏ ఈ సాయి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి, తహసిల్దార్ రఘు, ఎంపీడీవో సుజాత, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, కాకునూరి నారాయణ, కలసాని చంద్రశేఖర్, రావుల రాంబాబు చవ్వకుల రాజు, ఎడవల్లి నాగరాజు, గౌస్ ఉన్నారు.

## జవాబులు దారీతనాన్ని పెంపొందించడమే సహా చట్టం లక్ష్యం

**కలెక్టర్ ఎం .హనుమంతరావు**

**భువనగిరి, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించడమే సమాచార హక్కు చట్టం అసలు లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు అన్నారు. అక్టోబర్ 5 నుంచి 12 వరకు జరుగుతున్న సమాచార హక్కు వారోత్సవాలలో భాగంగా, శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులందరికీ ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి.వీరారెడ్డి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఏ.భాస్కర్ రావు అధ్యక్షత వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టిఐ చట్టం ద్వారా పౌరులకు ప్రభుత్వం సంస్థల పనితీరుపై నిఘా ఉంచే శక్తి లభించిందని, ఈ చట్టం అధికారుల పనితీరుపై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా, ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.అధికారులు చట్టంలోని ప్రతిభాగంపై పూర్తి అవగాహన కలిగి ఉంటేనే, దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని నిర్ణీత గడువులో సరిగా అందించగలరని ఆయన సూచించారు. ఇప్పటివరకు ఆర్టీఐ దరఖాస్తుల పరిష్కారంలో అన్ని శాఖలు చక్కగా స్పందించాయని, మరింత వేగంగా పరిష్కార ప్రక్రియ కొనసాగించాలన్నారు.ప్రతి శాఖాధికారి తన సిబ్బందికి ఆర్టిఐ చట్టం పై అవగాహన కల్పించే కార్యక్రమాలను తరచూ నిర్వహించాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ,, రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృతిక, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్ పాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అమ్మ నన్ను క్షమించు

**బీబీనగర్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

అమ్మా నన్ను క్షమించు .. ప్రపంచంలో ఎతల్లిని ఏ కొడుకు కొట్టలేనుకోడు.. అనుకోకుండా జరిగిన గొడవను వీడియో చిత్రీకరించి వైరల్ చేయడం వల్ల పరువు గల నేను మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుంటున్నా... నన్ను బాధ పెట్టినట్లు నా భార్య పిల్లల్ని బాధ పెట్టకు..నన్ను క్షమించండి అంటూ మృతుడు వీడియో చిత్రీకరించి యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్మండల కేంద్రంలోని పెద్ద చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు, భార్య తెలిపిన వివరాల ప్రకారం ఉప్పల్ విజయపురి కాలనీకి చెందిన రేవల్లి రాజు(40) గురువారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఇంట్లో నుండి ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయి బీబీనగర్ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య రేవల్లి మహిమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మృతుడి తల్లికి మధ్య జరిగిన గొడవ విషయాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టినందున మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడు భార్య ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉప్పల్ పోలీస్ స్టేషన్లో గురువారం మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఫిర్యాదురాలు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా గత నెలలో చావు పిలుస్తుంది అంటూ ఒకరు బీబీనగర్ పెద్ద చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మరువక ముందే మరో వ్యక్తి బీబీనగర్ పెద్ద చెరువులో పడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనతో బీబీనగర్ ఉలిక్కిపడింది. బీబీనగర్ పెద్ద చెరువు అంటేనే యమ డేంజర్ గా మారింది. ఆత్మహత్యలకు బీబీనగర్ పెద్ద చెరువు అడ్డాగా మారిందని పలువురు బాధను వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## 12న జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు విజయవంతం చేయాలి

**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 10 :**



సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 20 వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 12 న హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సమాచార హక్కు చట్టంపై నిర్వహించే అవగాహన సదస్సును విజయవంతం చేయాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ తెలిపారు. శుక్రవారం నల్లగొండలోని అంబేద్కర్ యూనివర్సిటీ వద్ద సమాచార హక్కు పరిరక్షణ చట్టం పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సు కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీ తనం కోసం తెచ్చిన సమాచార హక్కు చట్టం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 2005 లో వచ్చిన ఈ చట్టం పై సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎన్నో కార్యక్రాలు చేసిందని చెప్పారు. గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు అవగాహన సదస్సులు, ర్యాలీలు, ప్రదర్శనలు, సమావేశాలు, చర్చాగోశ్రీలు నిర్వ హించమని తెలిపారు. ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికలు పార దర్శకంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నెల 12 న సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సమాచార హక్కు చట్టం పై నిర్వహించే సదస్సుకు విద్యావంతులు, విద్యార్థులు, మహిళలు, యువకులు అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా. ఏ ఏ.ఖాన్, యాదగిరి గౌడ్, షరీఫ్, కన్నెకంటి చారి, నరహరి, మహేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## దేవరకొండ పట్టణానికి చెందిన పులిజాల హరిప్రసాద్ కు రసాయన శాస్త్రంలో ఎంజీయూ డాక్టరేట్ పట్టా



**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 10** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగం అధ్యాపకురాలు డా వై ప్రశాంతి పర్యవేక్షణలో సింథసి స్ క్యాటలెటిక్ అండ్ బయలాజికల్ అప్లికేషన్స్ ఆఫ్ మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్ వర్క్స్ అంశంపై పరిశోధన చేసి తన పరిశోధనా పత్రాన్ని సమర్పించి నందుకు గాను ఎంజియూ నుండి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. దేవరకొండ పట్టణానికి చెందిన శ్రీ పులిజాల రాములు కుమారుడైన పులిజాల హరిప్రసాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవరకొండ గ్రామం నందు మరియు ఇంటర్మీడియట్ శ్రీసత్యసాయి కాలేజ్ నందు మరియు డిగ్రీ సిటీ కాలేజ్ హైదరాబాద్ లో ఆ తర్వాత పీజీ జహీరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ పీజీ సెంటర్ మీర్జాపూర్ లో పూర్తి చేశారు. మెటల్ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణ, ఇంధన నిల్వ, ఔషధ సరఫరా మరియు సెన్సర్ సాంకేతికతలలో విస్తృతంగా ఉపయోగ పడతాయని తెలిపారు . ఇవి కార్బన్ డైఆక్సైడ్‌ను పట్టుకోవడం, నీటి శుద్ధి, హైడ్రోజన్ నిల్వ మరియు పునరుత్పత్తి శక్తి ఉత్పత్తిలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఈ సాంకేతికతలు పరిశ్రమల మరియు ఆరోగ్య రంగాల భవిష్యత్తును మార్చే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి.“ ఈ సందర్భంగా రసాయన శాస్త్రం విభాగ అధ్యాపకులు మరియు సహ పరిశోధకులు విద్యార్థులు హరిప్రసాద్ను అభినందించారు.

## నేరాలు-దారుణాలు

## ఆస్తి కోసం తండ్రి పై హత్యాయత్నం

**పెన్ పహాడ్, అక్టోబర్ 10( ప్రభాత వార్త )**

ఆస్తి కోసం తండ్రి పై హత్యాయత్నం జరిగిన సంఘటన పెన్ పహాడ్ మండలం మెగ్యతండ లో చోటు చేసుకుంది. పెన్ పహాడ్ ఎస్సై కస్తాల గోపికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం మేఘ్య తండా గ్రామానికి చెందిన అంగోతు కురువా కు సుమారు 24 సం.ల క్రితం వివాహం కోటమ్మ తో అయినది. వీరికి ఇద్దరు కొడుకులు సంతానం పెద్దకొడుకు పవన్ కల్యాణ్ 24సం.లు చిన్న కొడుకు ప్రవీణ్ కుమార్ 22సం., కోటమ్మ కు అక్రమ సంబంధం ఉన్నదని భావించి అంగోతు కురువా తన భార్యతో గొడవలు పెట్టుకొని గత 4 సం.ల నుండి ఇద్దరు వేరు వేరు గా అనగా కోటమ్మ శాంతినగర్ సూర్యాపేట లో కురువా మెగ్య తండాలో నివాసం ఉంటున్నారు. కొడుకులిద్దరూ వారి అమ్మ దగ్గర ఉంటున్నారు. అంగోత్ కురువా కు 6 ఎకరాల వ్యవసాయ భూమిని తన కొడుకులకు పంచి ఇవ్వకుండా వ్యవసాయం చేసుకుంటూ కొంత భూమిని అమ్మాలని అనుకుంటూ ఉండగా, కురువా బ్రతికి ఉంటే భూమి వారికి దక్కదు అని ఉద్దేశ్యం తో కోటమ్మ మరియు ఆమె ఇద్దరు కొడుకులు కలిసి కురువా ను చంపాలని ఉపాయం పన్ని తేదీ 6/7.10.2025 రోజున మధ్యరాత్రి 00.30 గంటల సమయం న కురువా కొడుకులు అయిన పవన్ కళ్యాణ్, ప్రవీణ్ కుమార్ లు కలిసి కురువా ఇంటికి వెళ్ళి, కరువా నోట్లో గుడ్డ కుక్కి, కళ్ళకు గంతలు కట్టి అతడినీ ఇనుప రాడ్ మరియు కర్రతో రెండు కాళ్ళపై, చేతులపై మరియు ఎడమ దవడ పై ఇష్టం వచ్చినట్లు కొట్టి చంపే ప్రయత్నం చేసినారు, చుట్టు పక్కలి వారు వస్తారనే భయం లో వాళ్ల తండ్రి కురువా ని బైక్ పై గవర్న మెంట్ హాస్పిటల్ సూర్యాపేట లో చేర్పించి అక్కడ నుండి పారిపోయారు. ఇట్టి విషయంలో ముగ్గురి పై హత్యాప్రయత్నం కేసు నమోదు చేసి ది రాజశేఖర్ పరిశోధన చేస్తుండగా శుక్రవారం ఉదయం కొడుకులిద్దరూ మెగ్యతండ కు వచ్చారనే సమాచారం రాగా వెంటనే వారిని పట్టుబడి చేసి ఇద్దరిని రిమాండ్ కు పంపించినట్లు ఎస్సై కాస్తాల గోపికృష్ణ తెలిపారు.

## ఆసుపత్రి ఎదుట ఉద్యోగుల మౌన ప్రదర్శన

**దేవరకొండ, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం తమకు ఆలస్యంగా జీతాలు చెల్లించడంపై వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు శుక్రవారం పట్టణంలో ఏరియా ఆసుపత్రి ముందు ఆస్పత్రి సూపరిండెంట్ రవి ప్రకాష్, గ్రేడ్1 రాజశ్రీ, యూనియన్ సెక్రటరీ సువర్ణ లత ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ, ప్ల కార్డులు పట్టుకొని మౌన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీతాలు చెల్లింపులో ప్రభుత్వ వైఖరి తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ లోపే జీతభత్యాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జీతాలు ఆలస్యంగా రావడం వల్ల ఉద్యోగులు ఆర్థికంగా ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేసిన వైద్య ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. తమ సమస్యలను ప్రభుత్వం తక్షణమే గుర్తించి, ప్రతి నెల సకాలంలో జీతాలు చెల్లించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## పారదర్శక పాలనకు సమాచార హక్కు చట్టం పాశుపతాస్త్రం..

**ఇంచార్జి డీఆర్ఓ అశోక్ రెడ్డి**




**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త అక్టోబరు 10:** పారదర్శక పాలనకు సమాచార హక్కు చట్టం పాశుపతాస్త్రం అని ఇన్చార్జి డిఆర్ఓ ,నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి అన్నారు. ఈ నెల 5 నుండి 12 వరకు నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలు భాగంగా శుక్రవారం డిఆర్ఓ ఛాంబర్ లో నిర్వహించిన సమాచార హక్కు చట్టం వారోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార యంత్రాంగాలలో బాధ్యతను, పారదర్శకత్వం పెంచేందుకు సమాచార హక్కు చట్టం బాగా ఉపయోగపడుతుందని అన్నారు. పౌరులు వారికి అవసరమైన సమాచారాన్ని 30 రోజుల్లో సమాచార హక్కు చట్టం కింద పొందవచ్చు అని తెలిపారు. జిల్లాలోని అధికారులు అందరూ సమాచార చట్టం నియమ నిబంధనల ప్రకారం పౌరులు కోరిన సమాచారాన్ని ఇచ్చి పౌరులకు సహకరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా , తహసిల్దార్లు, సమాచార హక్కు చట్టం సంస్థలు ,తదితరులు పాల్గొన్నారు.

## నిండిన చెరువు.. కొట్టుకుపోయిన రహదారులు..

**సమస్యను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే**





**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 10** ఇటీవల కురిసిన వర్షాల కారణంగా మండలంలోని ఏపీ లింగోటం గ్రామ చెరువు నిండి అలుగుపోస్తుంది. భారీ వరదతో లింగోటం నుంచి పోతనేని పల్లె బాట పూర్తిగా కొట్టుకుపోయింది. ఈ మార్గంలోనే ఐకేపీ కేంద్రం ఉండటంతో రైతులు, గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇక లింగోటం పరడ మార్గంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. దారి పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో రైతులు తమ తమ పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం పశుపతి గ్రామ ప్రజలు, రైతులతో కలిసి ప్రభావిత మార్గాలను సందర్శించారు. విషయాన్ని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే.. సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాంగోపాల్ రెడ్డి, గద్దగూటి యాదగిరి,యువ నాయకులు తండ సైదులు, మెడబోయిన కల్యాణ్, నరేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఐలమ్మ మృతి పట్ల సంతాపం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 10**



చెర్వుగట్టు గ్రామానికి చెందిన బండ ఐలమ్మ ఇటీవల అకాల మరణం చెందారు. శుక్రవారం ఆమె దశదిన కర్మలో చెర్వుగట్టు తాజా మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ మరియు స్థానిక నాయకులు పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బండ లింగయ్య, చీర రమేష్,కప్పే లింగస్వామి,దయ్యాలా శంకర్, మల్ల శివ, మోటే ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**నల్లగొండ ప్రభాతవార్త అక్టోబరు 10:**

హజరత్ లతీఫ్ షా వలి ఉర్స్ఎషరీఫ్ ఏర్పాట్లను మునిసిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, డి.ఇ., ఎ.ఇ., శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో కలిసి దర్గా పరిసరాల్లో ఏర్పాట్లను సమీక్షించారు. ఇనామ్‌దార్లు, ముత్తవల్లీలు, ఉర్స్ కమిటీ సభ్యులతో ఏర్పాట్లపై సమగ్ర చర్చ జరిపారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి లోటుబాట్లు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు సయ్యద్ సమాద్, ఖలీల్, ముత్తవల్లి సమీ ఉల్లా ఖాద్రీ, గౌస్ ఉల్లా ఖాద్రీ, ఉబైద్ ఉల్లా ఖాద్రీ, సల్మాన్ ఖాద్రీ, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో యువత ముందుండాలి

**నడిగూడెం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**

విద్యార్థులు సామాజికసేవా దృక్పథాన్ని అలవర్చుకునేందుకు జాతీయ సేవా పథకాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాల్లో నిర్వహించే ప్రత్యేక శిబిరాల్లో ప్రజలను చైతన్యవంతం చేయాలని మహాత్మాగాంధీ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి కోరారు.శుక్రవారం నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఈకే పేట, ఈకేపేట తండా లలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం శీతాకాల శిబిరాలను ప్రారంభించి మాట్లాడారు.నేటి యువత దేశానికి భవిత అని ఉన్నత లక్ష్యాల తో భవిష్యత్తులో మంచి పునాది వేసుకోవాలన్నారు.వారం రోజులపాటు గ్రామాల్లో పలుసామాజిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు.మహనీయుల జీవిత చరిత్రలు తెలుసుకొని వారిని ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు.ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శీతాకాల శిబిరాల సందర్భంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతూ అందరి ప్రశంసలను పొందుతున్నట్లు



తెలిపారు.ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రాధాన్యత లక్ష్యాలను వివరించారు. ఎన్ఎస్ఎస్ లక్ష్యాన్ని సాధించేందుకు విద్యార్థులంతా కృషి చేయాలన్నారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు అందజేసే సర్టిఫికెట్లు భవిష్యత్తు లో ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయనాయక్,ఎంఈఓ బి.ఉపేందర్రావు,ఎస్సై అజయ్ కుమార్ ,ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారులు జాన్‌పాషా, కే శ్రీధర్, మహేష్, వీరన్న, మదారు,సుజాత మణి నాగరాణి శైలజ , కాటమరాజు,పంచాయతీ కార్యదర్శి శోభన్ బాబు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ఆక్రమణ పై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కు వినతి

**మునగాల, అక్టోబర్ 10,ప్రభాతవార్త :**



వీధి రోడ్డు ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని రోడ్డు సమస్యను శాశ్వతంగా పరిష్కరించి సిసి రోడ్డు నిర్మాణం చేయాలనితహసిల్దార్ సరిత కు

కార్యదర్శి చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని 4 వ వార్డు లో పూర్వకాలం నుంచి ప్రధాన రహదారి వెంట పద్మావతి మహిళా పార్కు సందు చెరువు కట్ట నుండి నాగులమ్మ గుడికి వెళ్లే బజారు వరకు వరద నీరు వెళ్లేందుకు అలుగు కాలువ ఉండేదని తెలిపారు.కాలక్రమేనా నివాసాలు పెరగడంతో అలుగు కాలువపై బజారు ఏర్పడిందని,ఇట్టి అలుగు కాలువను కొంతమంది ఆక్రమించుకొని స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకోవడంతో,వీధి ప్రజలు నిత్యం రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని అన్నారు. రైతులు ట్రాక్టర్ పై ధాన్యం ,పశువులకు గడ్డి మేత తెచ్చుకునేందుకు కూడా ఇబ్బంది పడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే అధికారులు స్పందించి ఆక్రమణలకు గురైన చెరువు కాలువ హద్దులను వెలికి తీసి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని తమ యొక్క ప్రజలకు శాశ్వతంగా రోడ్డు సమస్య ను పరిష్కరించి సిసి రోడ్డు వెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తంగెళ్ల యాదగిరి, తంగేళ్ల సాంబశివరావు, బత్తిని సూరి,తంగెళ్లనవీన్,తంగెళ్లఅజయ్,గుంటిపెల్లి .పవన్, వెంకన్న, నాగేశ్వరరావు, జి శివ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మిన సిద్ధాంతం కోసం యుద్ధం చేసిన మహోన్నతవ్యక్తి దొడ్డ సురేష్

**చిలుకూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**



చిలుకూరు మండల మాజీ ఎంపీపీ, బి ఆర్ఎస్ మండల నాయకులు దొడ్డ సురేష్ గుండె పోటుతో బుధవారం మరణించారు శుక్రవారం జరిగిన ఆయన

అంతిమయాత్రలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని పాడే మోసారు. అనంతరం మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతాల కోసం యుద్ధం చేసిన మహోన్నత వ్యక్తి సురేష్ బాబు అని రాజకీయాలకు అతీతంగా ఉన్నత విలువలతో కూడిన రాజకీయం చేస్తూ ఎంతోమంది హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచి పోవడమే కాకుండా ఎన్నో సామాజిక కార్యక్రమాలతో ప్రజలను చైతన్యం చేసిన వ్యక్తి దొడ్డ సురేష్ అని ఆయనను కోల్పోవడం వ్యక్తిగతంగా, పార్టీ పరంగా తీర్చలేని లోటని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

### పలువురి సంతాపం:

కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి స్మశాన వాటికలో ఉన్న దొడ్డ సురేష్ బాబు భౌతిక గాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. సురేష్ మృతి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. సిపిఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు వివిధ పార్టీల నాయకులు విద్యాసంఘాల నాయకులు సురేష్ మృతి పట్ల సంతాపం తెలిపారు.

# ఆర్టిఐ చట్టంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

సీఐ రామకృష్ణారెడ్డి

**మునగాల ,అక్టోబర్ 10, ప్రభాతవార్త:**



ఆర్టిఐ చట్టంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సిఐ రామకృష్ణారెడ్డి తెలిపారు.శుక్రవారం మండల పరిధిలోని తాడ్వాయి సెయింట్ ఆన్స్ స్కూల్ లో ఆర్.టి.ఐ చట్టం పై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఐ ఆక్ట్ తో మనకు కావాల్సిన సమాచారాన్ని పొందవచ్చని తెలిపారు. దీంతో పాటు అవినీతిని నిరోధించవచ్చు అన్నారు.ప్రతివిద్యార్థి సమాజం పట్ల అవగాహనతో మెలగాలన్నారు. గవర్నమెంట్ అధికారులు, ప్రైవేటు సంస్థలు గవర్నమెంట్ సంస్థలు సంబంధించినటు వంటి సమాచారాన్ని ఎలా పొందాలి అనే విషయాల పై పూర్తి స్థాయిలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో నిమ్మ రైతులు

## పలకని ధరతో నష్టపోతున్న రైతన్న

**నడిగూడెం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**

మండలంలో పండ్ల తోటల సాగు ఆయకట్టు, ఆయకట్టు లేని గ్రామాల్లో రైతులు పెద్ద సంఖ్యలో చేస్తున్నారు. మామిడి తోటల తర్వాత ఎక్కువగా నిమ్మ తోటలు సాగు చేస్తుంటారు.ఆరుగాలం కష్టించి పండ్ల తోటలు సాగు చేయగా ఆశించిన దిగుబడి వచ్చినప్పటికీ ధర పలకకపోవడంతో రైతులు నష్టపోతున్నారు. పెట్టిన పెట్టుబడి కూడా పూడక అప్పుల పాలు కావలసిన పరిస్థితి నెలకొంది.మండలంలోని చెన్నకేశవపురం గ్రామంలో 2000 ఎకరాల పైచిలుకు నిమ్మ తోటలు సాగు చేస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో సుమారు పదివేల ఎకరాల వరకు నిమ్మ తోటలు సాగుతున్నాయి.మార్కెట్లో నిమ్మకాయల ధర పడిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కిలో 15రూపాయల నుంచి 20రూపాయల వరకు ధర పలుకుతుండడంతో గిట్టుబాటు కావడం లేదని నష్టపోతున్నామని నెంబర్ రైతులు వాపోతున్నారు.గత కొద్దిరోజులుగా ఇదే పరిస్థితి నెలకొంది.వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో కాపు పూర్తిస్థాయిలో రాకపోవడంతో దిగుబడి తగ్గిందని మరోవైపు ధర పలకకపోవడంతో నష్టపోతున్నామని అంటున్నారు.నిమ్మకాయలను నిలువ చేసేందుకు శీతల గిడ్డంగులు జిల్లాలో లేకపోవడం రైతులకు ఇబ్బందిగా మారింది.నిల్వ చేస్తే ధర వచ్చినప్పుడు అమ్ముకుంటే లాభం వస్తుంది.శీతల గిడ్డంగులు లేకపోవడంతో పంట చేతికి రాగానే మార్కెట్లో పలుకుతున్న ధరకు రైతులు అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడింది.దీంతో నష్టపోతున్నారు.జిల్లాలో నిమ్మ ఆధారిత పరిశ్రమ ఏర్పాటు చేస్తే గిట్టుబాటు ధర లభిస్తుందని రైతు సంఘం నాయకులు పేర్కొన్నారు. నిమ్మకాయలుచేతికి రాగానే రైతులు వెంటనే ఖమ్మం,హైదరాబాద్, ఏలూరు, ఢిల్లీ,కలకత్తా తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తుంటారు.ఆయా ప్రాంతాల్లో నిమ్మకాయలకు డిమాండ్ పలకడంతో ఎగుమతి చేసి అక్కడే అమ్ముతున్నారు. నిమ్మ రైతులను ప్రభుత్వము ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రతిభంధకం ఏర్పడి నిమ్మ రైతులు నష్టాల పాలవుతున్నారని అన్నారు.




# మాజీ సర్పంచ్ మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే

**నడిగూడెం, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**



మండలంలోని బృందావనపురం గ్రామ మాజీ సర్పంచ్ మండవ అంతయ్య మృతికి కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి సంతాపం తెలిపారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అంతయ్య మృతి పార్టీకి తీరని లోటు అన్నారు.సర్పంచిగా, లిఫ్ట్ చైర్మన్‌గా గ్రామఅభివృద్ధికి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు.రత్నవరం గ్రామంలో మృతి చెందిన కాంగ్రెస్ నాయకుడు రామిని రవీందర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అనంతరం రత్నవరం గ్రామంలో రామిని కృష్ణారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.రామాపురం గ్రామంలో అత్తింటి వారు జరిపిన దాడిలో గాయపడ్డ లక్ష్మిని పరామర్శించారు.దాడికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూత్కూరి వెంకటరెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వాహన అద్దాలకు బ్లాక్ ఫిలిం వేయించవద్దు

ఎస్సై. ప్రవీణ్ కుమార్

**మునగాల ,అక్టోబర్ 10, ప్రభాతవార్త:**



కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం వేయించడం మోటారు ట్రాన్స్పోర్ట్ చట్టరీత్యా విరుద్ధం అని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు,జిల్లా ఎస్పి నరసింహా ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించి గుర్తించిన కార్లకు బ్లాక్ ఫిలిం తీసివేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లాక్ ఫిలిం వెనుక నేర సంఘటనలు జరిగిన సందర్భాలు ఉన్నాయన్నారు. నేరాల నియంత్రణ లో భాగంగా మండల పరిధిలో జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహించి కార్లకు ఉపయోగించే బ్లాక్‌ఫిల్మ్ ను తీసివేయడం జరిగిందన్నారు. వాహన దారులు సహకరించగలరని బ్లాక్‌ఫిలిం ఉపయోగించవద్దని హెచ్చరించారు.

# బైక్ మెకానిక్ వర్క్ షాప్ లో బైక్ చోరి

**మునగాల ,అక్టోబర్ 10 , ప్రభాతవార్త :**

మునగాల మండల కేంద్రంలో బైక్ మెకానిక్ వర్క్ షాప్ లో బైక్ చోరి జరిగిన సంఘటన గురువారం తెల్లవారుజామున చోటుచేస్తుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం వివరాల్లోకెళ్తే గ్రామానికి చెందిన సాయి మెకానిక్ వర్క్ షాప్ లో గురువారం రాత్రి ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు చోరీ పాల్పడి బైక్ ని అపహరించక పోయినట్లు తెలిపారు. ఈ విషయమై సి సి ఫుటేజ్ ఆధారంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

# నాగార్జున సాగర్ వార్త

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే భగత్ జన్మదిన వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 10:**



నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ కు అభిమానులు కార్యకర్తలు గజమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం భగత్ రక్తదాన శిబిరం ప్రారంభించి మొక్కలను నాటారు.



అభిమానులు కార్యకర్తలు సమక్షంలో కేకులు కట్ కట్ చేశారు. అంతకుముందు హాలియా ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు పట్టణ అధ్యక్షులు, వద్దే సతీష్ రెడ్డి, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్ ఉడుతూరి, శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ సుధాకర్, పొదిలి శ్రీనివాస్ సురభి రాంబాబు, చెన్ను సుందర్ రెడ్డి, అనుమల శ్రీనివాస్ రెడ్డి, దుర్గయ్య, కాశయ్య, రావులపాటి ఎల్లయ్య, పిల్లి వెంకట్, సైదాచారి, సందీప్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సి ఏం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 10:**



నాగార్జునసాగర్ నియోజక వర్గంలో వివిధ మండలాలోని గ్రామాలకు చెందిన లబ్ధిచేకూరిన బాధిత కుటుంబాలకు సీఎం సహనిధి చెక్కులను శుక్రవారం ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 13మంది బాధిత కుటుంబాలకు మంజూరైన 4,15,000 రూపాయల చెక్కులను అందజేసిన బాధితులకు అందజేశారు

## నిజాయితీని చాటుకున్న పేపర్ బాయ్

**చిలుకూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**



చిలుకూరు మండల కేంద్రానికి చెందిన కందుకూరి శ్రీనివాస్ వార్త తదితర పత్రికల పేపర్ల ఏజెంట్ బోయిగా పనిచేస్తున్నాడు. రోజు మాదిరి పేపర్ ఇంటింటికి డెలివరీ చేస్తున్న సమయంలో మొబైల్ అతనికి దొరికింది. ఆ మొబైల్ ను స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ వెంకటేశ్వర్లకు అప్పగించి అతని నిజాయితీని చాటుకున్నాడు. సెల్ పోగొట్టుకున్న బాధితుడికి అప్పగించారు.

## ఘనంగా భగత్ జన్మదిన వేడుకలు

**త్రిపురారం, ప్రభాతవార్త:**



నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు, బారాస నియోజకవర్గ ఇన్చార్జి నోముల భగత్ కుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అడాహాక్ కమిటీ అధ్యక్షులు పామోజు వెంకటాచారి, పార్టీ మండల మాజీ అధ్యక్షులు అనుమల శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ భగత్ జన్మదిన స్ఫూర్తితో పార్టీ పటిష్టతకు అందరూ సంఘటితంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకన్న యాదవ్, సీనియర్ నాయకులు అనుముల శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దస్తగిరి, బైరం కృష్ణ, జంగిలి శ్రీనివాస్, దైద రవి తదితరులున్నారు.

## కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలి

**నడిగూడెం, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోవటానికి బిజెపి ప్రభుత్వమే కారణమని మండల సిపిఎం కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యుడు బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు, మంత్రులు నైతిక బాధ్యతవహించి వారి పదవులకు రాజీనామా చేయాలని సత్యనారాయణ డిమాండ్ చేశారు. సామాజిక న్యాయం కోరే శక్తులు ప్రజాస్వామిక వాదులంతా కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. నడిగూడెం మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కుల గణన సర్వే నిర్వహించి బీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపిన స్పందించలేదు అన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపిన ఆమోదించకపోవడం వల్లనే రిజర్వేషన్లు ఆగిపోయాయి అని అన్నారు. బిజెపి కులతత్వ మనువాద పార్టీ అయినందున కుల వ్యవస్థ అసమానతలు ఉండాలని మనుధర్మశాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుంది అని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు రావాల్సిన హక్కులంటిని కాల రాస్తుంది అని రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నం చేయలేదు అన్నారు. కేంద్రంలో అధికారంలో బిజెపి ఉండటం వల్లనే రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడింది అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కావాలంటే రాష్ట్రంలో కేంద్రంలో బిజెపి లేకుండా ఓడిస్తేనే బీసీ రిజర్వేషన్ అమలు అవుతాయని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న రాష్ట్రాలకి నిధులు ఇవ్వకుండా యూరియా సరఫరా చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మీద వ్యతిరేకత రావాలని కేంద్ర ప్రభుత్వం నాటకాల ఆడుతుందని విదేశాల నుండి పత్తినీ ఎలాంటి సుఖాలు లేకుండా దిగుమతి చేసుకోవడానికి అనుమతి ఇచ్చిందని పత్తి రైతులను దెబ్బతీయటం కొరకే కేంద్ర ప్రభుత్వం చూస్తుందని, యూరియా అవసరమైనప్పుడు యూరియా సరఫరా చేయదు, పంట చేతికొచ్చినప్పుడు గిట్టుబాటు ధర ఇవ్వదు ఇలాంటి రైతు వ్యతిరేక నిర్ణయాలనీ తీవ్రంగా వ్యతిరేకించాలనీ రైతులు, కార్మికులు, ఉద్యోగస్తులు, బీసీ, ఎస్సీ, మైనార్టీ, మహిళ మహిళలు మొత్తం పోరాటాలకు సిద్ధం కావాలని సత్యనారాయణ పిలుపునిచ్చారు.

## నమస్తే క్యాంపు నిర్వహణ

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్10:**



కేంద్ర సామాజిక న్యాయం మరియు అధికార పరిరక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే నమస్తే పథకం హాలియా మున్సిపాలిటీలో అమలు చేయబడుతుందని కమిషనర్ రామదుర్గారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం హాలియాలో నమస్తే ప్రొఫైలింగ్ క్యాంప్ నిర్వహించారు. అందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో అనధికార వ్యర్ధ సేకరణదారులు అనగా కాగితాలు, ప్లాస్టిక్ వంటివ్యర్థాలను సేకరించి జీవనోపాధి పొందుతున్న వారిని గుర్తించడానికి మరియు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం పథకం ప్రవేశపెట్టిందని తద్వారా వారికి గుర్తింపు కార్డులు, సామాజిక భద్రత, ఆరోగ్య భీమా, నైపుణ్య అభివృద్ధి వంటి ప్రయోజనాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ రవికుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు ఒక్క శాతం తగ్గినా రాష్ట్రాన్ని అగ్ని గుండంగా మారుస్తాం

**బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్**

**రాజాపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**

బీసీ లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9 పై హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ బీసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మాగాంధీ కూడలిలో శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టిన సందర్భంగా బీసీసంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో సగభాగం ఉన్న బిసిలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పై హైకోర్టు విధించిన స్టే ను ఎత్తివేసేందుకు సుప్రీం కోర్టులో న్యాయపోరాటం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 42 శాతం బిసి రిజర్వేషన్లకు ఒక్క శాతం తగ్గినా రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామన్నారు. కోర్టులను అడ్డంపెట్టుకొని బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని కుట్రలు పన్నితే బీసీల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని రిజర్వేషన్



వ్యతిరేక వర్గాలకు ఆయన హెచ్చరించారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పార్టీలకతీతంగా బీసీలంతా ఏకం కావలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, బిజెపి నేతలు దాచేపల్లి రాజు, సూరారం వెంకటేష్, చిగుళ్ల బీరయ్య, కాకల్లా నవీన్, కాంగ్రెస్ పార్టీ నేతలు గౌర బక్కయ్య, వస్పరి సుధాకర్ అఖిలపక్ష నేతలు బొంగోని ఉప్పలయ్య, ఎర్ర గోకుల జస్వంత్, గుర్రం నరసింహులు, ఏమ్మ భాస్కర్, బిర్రు లవన్, గజ్జల రాజు, పాండవుల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్లకార్డులు ధరించి నినాదాలు చేశారు.

## మానసిక ఆరోగ్యం పెంపొందించుకోవాలి

**నడిగూడెం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**



నడిగూడెం మండల కేంద్రంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కస్తూరిబా బాలికల విద్యా నిలయం విద్యార్థినులకు మానసిక ఆరోగ్యం పై నడిగూడెం పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్ శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనసును ప్రశాంతంగా ఉంచుకున్నప్పుడే అనుకున్నది సాధిస్తామని, ఇందుకు మెడిటేషన్, యోగ బాగా ఉపయోగ పడుతుందని అన్నారు. మానసిక ఒత్తిడి ఉన్నవాళ్లు, మానసికంగా కృంగిపోయే వాళ్ళు, దురలవాట్ల నుండి బయట పడాలనుకునే వాళ్ళు 14416 (టెలిమానస్) ఫోన్ నెంబర్ కు కాల్ చేసినట్లయితే నిపుణులైన వైద్యులచే సమస్యకు పరిష్కారం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె దవఖాన డాక్టర్ హరినాథ్ హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, కస్తూర్బా గాంధీ విద్యా నిలయం స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, ఎ.యన్.యం సుజాత, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో పాడి ఆవు మృత్యువాత

**మోటకొండూర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**

మోటకొండూర్ మండలంలో నాంచారిపేట గ్రామానికి చెందిన రైతు పైళ్ళ. సుధాకర్ రెడ్డి చెందిన పాడి ఆవు తమ వ్యవసాయ బావి ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ వైర్లు తగిలి ప్రమాదవశాత్తు శుక్రవారం సాయంత్రం మృతి చెందింది సుమారు దాని విలువ లక్ష రూపాయలు ఉంటుందని సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వ పరంగా తనను ఆదుకోవాలని రైతు ప్రభుత్వాన్ని కోరారు.



## సమాచారహక్కు చట్టం అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

*చండూరు,10అక్టోబర్,ప్రభాతవార్త:*

సమాచారహక్కు చట్టం అమలులోకి వచ్చి 20వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సమాచారహక్కు పరిరక్షణ సమితి,ఎలక్షన్‌వాచ్ కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 12న హైద్రాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించే అవగాహన సదస్సును విజయవంతం చేయాలని సమాచారహక్కు పరిరక్షణ సమితి,ఎలక్షన్‌వాచ్ కమిటి జాతీయ చైర్మన్ డా.బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ అన్నారు.శుక్రవారం నల్లగొండలోని అంబేద్కర్ యూనివర్సిటీవద్ద అవగాహన సదస్సు



కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పారదర్శకత,జవాబుదారితనంకోసం తెచ్చిన సమాచార హక్కు చట్టంను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ చట్టంపై సమాచార పరిరక్షణ సమితి ఎన్నో కార్యక్రమాలు చేసిందని చెప్పారు.గ్రామస్థాయినుంచి జాతీయ స్థాయివరకు అవగాహన సదస్సులు,ర్యాలీలు, ప్రదర్శనలు, సమావేశాలు చర్చాగోష్ఠిలునిర్వహించినట్లు తెలిపారు.ఎలక్షన్ వాచ్ కమిటి ఆధ్వర్యంలో ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు కేశవులు వెల్లడించారు.ఈ నెల 12న సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమాచారహక్కు చట్టంపై నిర్వహించే అవగాహన సదస్సుకు విద్యావంతులు, విద్యార్థులు,మహిళలు, యువకులు అన్నివర్గాల ప్రజలు హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో డా.ఏఏ ఖాన్,యాదగిరిగౌడ్, ఫరీఫ్,కన్నెకంటి చారి,నరహరి, మహేష్,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

---

పాత నేరస్తుడు జెకే. మహేష్ అరెస్టు, రిమాండ్ కు తరలిపింపు : ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.చట్టవిరుద్ధమైన కార్యకలాపాలతో ప్రజలను భయభ్రంతులకు గురి చేస్తున్న రౌడీషీటర్ జెకే.మహేష్ తో పాటు మరో నిండుతుడు రబ్బానీ ను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఖానాపూరం హావేలి ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ బుధవారం తెలిపారు. నిందుతుడు మహేష్ గంజాయి, సరఫరా, దాడులు, దౌర్జన్యలు, బెదిరింపులు,హత్యాయత్నం, భూకబ్జాలకు పాల్పడుతూ... వరుస నేరాలతో ప్రజలను భయభ్రంతులకు గరిచేస్తున్న నేపథ్యంలో నిందుతుడి నేర ప్రవృతిని శాశ్వతంగా చెక్ పెట్టడానికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు టౌన్ ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో ఇటీవల గాంధీ జయంతి రోజున నగరంలోని శ్రీనగర్ ప్రాంతంలో ఇద్దరు రౌడీ షీటర్లు దాడులకు తెగపడిన కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. గతంలో మధ్యప్రదేశ్ లోని మోరిని జిల్లాలో నమోదు అయిన గంజాయి కేసులో నేరం రుజువు కావడంతో మహేష్ కు 10 సంవత్సరాల జైలుశిక్ష పడినట్లు తెలిపారు. మొత్తం 18 కేసుల్లో ఇల్లందు పోలీస్ స్టేషన్ లో (13 ) కేసులు, హైదరాబాద్ లోని కుకట్ పల్లి, ఉప్పల్, వనస్థలిపురం (03) కేసులు,ఖమ్మం ఖానాపురం హావేలి పోలీస్ స్టేషన్ లో (01)కేసుతో పాటు మధ్యప్రదేశ్(01) వుందని అన్నారు.పలు కేసుల్లో అరెస్ట్ అయి జైలుకు వెళ్లి బెయిల్ పై తిరుగుతున్నాడని పేర్కొన్నారు..ప్రముఖులతో దిగిన ఫోటోలతో ఇంస్టాగ్రామ్ లో రిల్స్ చేస్తూ.. ప్రజలను భయభ్రంతులకు గురిచేస్తాడని తెలిపారు.నిందుతుల నుండి ఫోర్డ్ ఇండోవర్ కారు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

## గాలి వాన బీభత్సం.....

### అప్పన్నపేటలో 24 గంటల పాటు నిలిచిపోయిన కరెంట్ సరఫరా పునరుద్ధరించిన ట్రాన్స్కో సిబ్బంది

*గరిడేపల్లి, అక్టోబర్10, ప్రభాతవార్త :*

గరిడేపల్లి మండలంలో గురువారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. గరిడేపల్లి నుంచి అప్పన్నపేట వెళ్లే ప్రధాన రహదారి వెంట ఉన్న మూడు విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. మరికొన్ని స్తంభాలు ఒరిగిపోయాయి. దీంతో సుమారు 24 గంటల పాటు పాత, కొత్త అప్పన్నపేట గ్రామానికి కరెంటు పూర్తిగా నిలిచిపోయింది.



ట్రాన్స్కో సిబ్బంది మండల ఏఈ సాయి కృష్ణ ఆధ్వర్యంలో ఒరిగిపోయిన స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు వేసి, ఒరిగిన స్తంభాలను సరిచేసి విద్యుత్ తీగలు ఏర్పాటు చేశారు. గరిడేపల్లి సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా జరిగే ప్రధాన లైన్ కు సంబంధించిన ఒక స్తంభం ఒరిగిపోయింది. ఆ స్తంభం పొలాల మధ్య ఉండటంతో దాని స్థానంలో కొత్త స్తంభం వేసే పరిస్థితి లేకుండా పోయింది. విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసే మిషన్ పొలంలోకి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో పనులు నిలిచిపోయాయి. అప్పటికే 24 గంటల పాటు కరెంటు లేకపోవడంతో గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీని దృష్టిలో పెట్టుకొని ట్రాన్స్కో సాయి కృష్ణ సిబ్బందితో కలిసి ప్రత్యామ్నాయ చర్యల ద్వారా తాత్కాలికంగా గ్రామానికి కరెంటు సరఫరా అందించారు. కరెంటు సరఫరా రావటంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయంపై ఏ ఈ సాయి కృష్ణ మాట్లాడుతూ శనివారం పొలం మధ్యలో ఉన్న స్థంబాన్ని తొలగించి సిబ్బంది ద్వారా స్తంభాన్ని నిలబెట్టేందుకు అవసరమైన చర్యలను తీసుకుంటామని ఆయన తెలిపారు. అప్పటివరకు తాత్కాలికంగా ప్రత్యామ్నాయ ఫీడర్ ద్వారా అప్పన్నపేట గ్రామానికి కరెంటు సరఫరా అందిస్తున్నట్లు ఆయన వివరించారు.

## సిజెఐపై దాడిని ఖండించిన కొమ్ము గణేష్

*చండూరు రూరల్,10అక్టోబర్,ప్రభాతవార్త:*



భారతదేశ న్యాయవ్యవస్థ ప్రపంచ న్యాయవ్యవస్థకు మార్గదర్శిగా ఉండేవిదంగా రూపుదిద్దుకుందని, అలాంటి న్యాయవ్యవస్థకు మొదటి వ్యక్తి భారత ప్రధాన న్యాయమూర్తి అని అలాంటి వ్యక్తిపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని సామాజిక ఉధ్యమకారుడు కొమ్ము గణేష్ ఆవేధన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు సిజెఐపై దాడిని ఆయన ఖండించారు.

## . సరస్వతి పుత్రిక కావ్యకు ఆర్థిక భరోసా


### ... ఇఎల్‌వి ఫౌండేషన్ అధినేత భాస్కర్ రూ.లక్ష ఆర్థిక సహాయం

### వార్త కథనానికి స్పందన..



*గట్టుప్పల్,10అక్టోబర్,ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామానికి చెందిన భీమనపల్లి యాదయ్య కుమార్తె కావ్య మెడికాలేజీ యూనివర్సిటీలో 5వేల ర్యాంకు వచ్చినప్పటికీ ,కాలేజీలో చేరడానికి ఆర్థిక ఇబ్బందులతో చదువు ఆగిపోవాల్సిన పరిస్థితి వచ్చింది.ఈ సమయంలో శుక్రవారం వార్త దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన ఈఎల్‌వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ఫౌండేషన్ ద్వారా భీమనపల్లి కావ్యకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ఇరుగదిండ్ల అశోక్ చేతులమీదుగా అందజేశారు.



వార్త

పేదరికాన్ని జయించి డాక్టర్ కావాలని కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్న భీమనపల్లి కావ్య

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంతో చదువు ఆగిపోవద్దని,ఎన్ని కష్టాలు వచ్చినా ముందుకుసాగాలని అన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని అధిగమించి మంచి ర్యాంకు సాధించిన కావ్య డాక్టర్ కావాన్న కల నెరవేరాలని ఆకాంక్షిస్తూ,కావ్యను అభినందించారు.ఫౌండేషన్ ఎల్లప్పుడు కావ్యకు అండగా ఉంటుందని,కావ్యలక్ష్యాన్ని చేరుకునేందుకు అన్నివిధాల సహకారం అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.అదేవిదంగా మర్రిగూడ మండలానికి చెందిన మరో వ్యక్తి కావ్య కుటుంబ సభ్యులను పిలిపించి రూ.70వేలను అందించారు.కావ్యకు తన సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ తన చదువుకొనసాగడానికి, డాక్టర్ కావాలన్న లక్ష్యం నెరవేరడానికి ఆర్థిక సహకారం అందించినవారికి తాను ఎల్లప్పుడు రుణపడి ఉంటానని తెలుపుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.వార్త కథనానికి స్పందన రావడంతో వారు వార్త ప్రతిక యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్మకన్నె గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలు,ఈ ఎల్వీ ఫౌండేషన్ సభ్యులు,కావ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## దివ్యాంగులకు రెడ్డీస్ ఫౌండేషన్ చేయూత



*కొండమల్లేపల్లి,10అక్టోబర్,ప్రభాతవార్త:*

స్వయం ఉపాధికల్పక కొరకు డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ మండల పరిధిలోని వికలాంగులకు సహాయం చేసి,జీవితంలో స్థిరపడటానికి చేయూతనందించడానికి మండల కేంద్రంలోని సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో వారు తీసుకున్న యూనిట్లపై అవగాహన కల్పించారు.దివ్యాంగులు ఎవరిపై ఆధారపడకుండా స్వయంగా తమ వ్యాపారాలను తామే చేసుకునేవిదంగా చేయూత ఇస్తున్నట్లు ఫౌండేషన్‌వారు పేర్కొన్నారు.ఒక్కో అభ్యర్థికి కుట్టు మిషన్,పిండి మిల్లు,తదితర యూనిట్లను అందించామని వారు తెలిపారు.దివ్యాంగులు తమ సొంత వ్యాపారంపై అభివృద్ధి చెందాలనే ఆలోచనతో డార్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శిక్షణ పూర్తిచేసుకున్న దివ్యాంగ అభ్యర్థులకు బెనిఫిట్ అయిన 14మందికి యూనిట్ గ్రాంట్ పత్రాలు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ డైరెక్టర్ పిఎస్.శ్రీనివాస్,ఫౌండేషన్ టెరిటరీ హెచ్.సాయితేజ, దేవరకొండ క్లస్టర్ కోఆర్డినేటర్ వినయక్ కుమార్,నల్లగొండ క్లస్టర్ కోఆర్డినేటర్ మణికంఠ,దివ్యాంగులు,తదితరులు పాల్గొన్నారు.

## వాసవీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

*కొండమల్లేపల్లి,10అక్టోబర్,ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లిలో సాగర్‌రోడ్డులో గల వాసవీమాత ఆలయంలో ఆలయ కమిటీ,గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా హరిద్వార్ శాంతి కుంజ్‌నుంచి వచ్చిన శక్తి కలశానికి భక్తులు ఘన స్వాగతం పలికారు.అనంతరం నిర్వహించిన గాయత్రి యజ్ఞంలో పాల్గొన్నారు.పూజ అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి కర్నాటి శ్రీనివాస్,తేరటిపలనఇల బుచ్చిరాములు,సోమ జగన్‌మోహన్,గాయత్రి పరివార్ సభ్యులు చంద్రమౌళి,దాచేపల్లి వెంకటేశ్వర్లు,చిత్తరంజన్‌రెడ్డి,యాద వరలక్ష్మి,అజిత, దుండిగళ్ల మాధవి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ఆకస్మిక తనిఖీ

*చింతపల్లి,10అక్టోబర్,ప్రభాతవార్త:*



చింతపల్లి విటిన్గర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో గర్భిణి స్త్రీల వివరాలు,హై రిస్క్ కేసుల డేటా,ఫీవర్ సర్వే,తదితర రకార్డులను ఆయన పరిశీలించారు. వార్డులో చికిత్స పొందుతున్న రోగులను వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.డెంగ్యూ,ఆర్‌డిటి కిట్లనిల్వలను పరిశీలించారు.సీజనల్ వ్యాధుల దృష్ట్యా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని అన్నారు.విధులపట్ల నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.కళ్యాణ్ చక్రవర్తి,ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డా.వంశికృష్ణ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన కై సర్వేజన ఫౌండేషన్ తో ఎంజియూ ఒప్పందం



నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 10

రోడ్డు భద్రతపై విద్యార్థులకు మరియు ప్రజలకు అవగాహన కల్పించే సదుద్దేశంతో సర్వేజన ఫౌండేషన్ మరియూ ఎంజియూ పరస్పరం ఒప్పంద పత్రాలను పంచుకున్నారు. రోడ్డు భద్రత ద్వారా దేశ జిడిపిలో మూడు శాతం నష్టం వాటిల్లుతున్నట్లు ప్రజలకు సరైన అవగాహన ద్వారా గోల్డెన్ అవర్ ను సద్వి నియోగ పరచుకొని ప్రాణాలను కాపాడటం ద్వారా కుటుంబ మనో వేదనను తగ్గించవచ్చని ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. యువతకు అవగాహన కల్పించడం ద్వారా మంచి ఫలితాలను రావట వచ్చున్నారు . ప్రముఖ వైద్యులు గురువారెడ్డి మరియు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బి జనార్దన్ రెడ్డి నేతృత్వంలో సాగుతున్న సేవ కార్య క్రమాలను విశ్వవిద్యాలయ పరిధిలోని విద్యాలయాల్లో నిర్వహించి అనం తరం వారి ద్వారా గ్రామాలలో అవగాహనలు కల్పించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి ఆన్లైన్ లో మాట్లాడుతూ కలింగ యుద్ధంలో లక్ష మంది ప్రాణాలు కోల్పోగా నేడు భారతదేశ వ్యాప్తంగా ఏడాదికి లక్షల్లో ప్రాణాలు కోల్పోవడమే కాక వారి కుటుంబాలను నిరాశ్రయులను చేయడం అత్యంత పెను విషాద మని కేవలం అవగాహన ద్వారా మాత్రమే వాటిని నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, ఐ క్యూ ఏ సి డైరెక్టర్ డా మిరియాల రమేష్, మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ డా కౌత శ్రీదేవి, డా సురం శ్వేత, ఫౌండేషన్ ప్రతినిధులు ప్రవీణ్ పాల్గొన్నారు.




# అవినీతి చిట్టాపై పూర్తి స్థాయి విచారణ జరపాలి

చిట్యాల, అక్టోబర్ 10, ప్రభాతవార్త



అవినీతి చిట్టాపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. రెవిన్యూ పరిధిలో పరిష్కరించాల్సిన భూముల సమస్యలను పరిష్కరించకుండా, ల్యాండ్ మాఫియాకు పూర్తి స్థాయిలో సహకరిస్తూ, డబ్బుల సంపాదనే ధ్యేయంగా పెట్టుకుని అవినీతిపరుడైన చిట్యాల తహసీల్దార్ ను ఏసీబీ శాఖ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడాన్ని ఆయన హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు మాట్లాడుతూ న్యాయంగా పరిష్కారం కావలసిన భూ సమస్యలను పరిష్కారించకుండా పూర్తి స్థాయిలో ల్యాండ్ మాఫియా కు సహకరిస్తూ లంచాలను ప్రోత్సహిస్తూ, లంచం ఇచ్చిన అక్రమార్కులకు కొమ్ము కాస్తూ, న్యాయంగా లబ్ది పొందాల్సిన అభాగ్యుల విషయంలో భయభీతికి గురిచేసిన ఇతని కార్యకలాపాలతో విసుగెత్తిన బాధితులను ఆదుకోవాలని, రెండు రోజుల క్రితం ఇతని అవినీతిపై ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బర్రె సంజీవ, కూరాకుల సురేష్, మహంకాళి శ్రీనివాస్, జిట్టా రమేష్, జోగు శేఖర్, పాల చిన్న నర్సింహా, చింత శ్యామ్, కోళ్ల శివ తదితరులు ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరం

## అర్రూరి వెంకటేశ్వర్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్....!!

**ప్రభాతవార్త నకిరేకల్ అక్టోబర్ 10** నకిరేకల్ పట్టణంలోని విద్యాసంస్థలకు బందుకు పిలుపు నివ్వడం జరిగింది,బిసి రిజర్వేషన్లు లేని ఎన్నికలు మాకొద్దు,పార్టీ పరమైన రిజర్వేషన్లు సైతం మాకొద్దు, మా న్యాయబద్ధ హక్కులు సిద్ధించినాకనే ఎన్నికలకు పోవాలి. అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలి, గవర్నర్ దగ్గర పెండింగులో ఉన్న బిల్లుకు తక్షణము ఆమోదముద్ర సాధించుకునే దిశలో గవర్నర్ పై ఒత్తిడి పెంచే విధంగా గవర్నర్ కు ఆదేశాలు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి పెంచే విధంగా కార్యాచరణ మొదలుపెట్టాలి. గవర్నర్ ఆమోదం ఒక్కటే సరిపోదు,9వ షెడ్యూలు రక్షణే మన హక్కులను నిలబెట్టగలుగుతుంది.కాబట్టి రిజర్వేషన్ బిల్లులకి 9వ



షెడ్యూలు రక్షణ కల్పించేలా కేంద్ర ప్రభుత్వం పై, అధికారంలో ఉన్న బిజెపి నాయకులపై ఒత్తిడి పెంచుతూ ఉద్యమ కార్యాచరణ సాగాలి,విద్యాసంస్థల బంధు కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చెరుగుడు రవి యాదవ్ ,ఓ బి సి రాష్ట్ర కార్యదర్శి నూనె కోటి నకిరేకల్ నియోజకవర్గ బీసీ యూత్ అధ్యక్షులు గోగి కార్ పరమేష్ ,బిసి విద్యార్థి నాయకులు నితిన్ కుమార్, మహేష్ భాస్కర్ పాల్గొన్నారు.

# జాతీయ బాలిక దినోత్సవం

ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ 9



కేతేపల్లి మండలం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో జాతీయ బాలిక దినోత్సవ పోషణ మాసం ప్రోగ్రామ్ కార్యక్రమం నిర్యహించటం జరిగింది.కిషోర బాలికలో రక్త హీనత, సమతుల ఆహారంతీసుకోవాలి. గర్భిణీ, పిల్లలు లో పోషణ లోపం,రాకుండా ఆకుకూరలు పల్లిలు, నువ్వులు బెల్లం, మొలకలు ఎక్కువ తీసుకోవాలి అని తల్లులు కు,కిషోర అవగాహనా నిర్యహించటం జరిగింది.బాల్య వివాహాలు, లింగ వివక్షత వ్యక్తి గత పరిశుభ్రత గురించి, విరించటం జరిగింది. ఈకార్యక్ర మానికి వచ్చిన ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, హెచ్ఎం రఘు ,హెల్త్ సూపెర్వైసర్ రోజా, చైల్డ్ హెల్ప్ లైన్ ఝాన్సీ, ఐసిడిఎస్ సూపర్వైజర్ కళావతి , స్కూల్ టీచర్స్ అంగన్వాడీ టీచర్స్, ఆశలు, తదితరులు ఈ ప్రోగ్రాం లో పాల్గొన్నారు .

# హుండీ ఆదాయం 40 లక్షలు



నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 10

తెలంగాణ శ్రీశైలం గా విరాజిల్లుతున్న ప్రసిద్ధ శైవ క్షేత్రం చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకల హుండీల ఆదాయం రూ. 40,46,640/ వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నవీన్ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారము ఉదయం గట్టుక్రింద అమ్మవారి ఆలయ హుండీలు మరియు గట్టుపైన శ్రీ స్వామివారి ఆలయ హుండీలను లెక్కించారు. గట్టుక్రింద అమ్మవారి ఆలయ హుండీ ఆదాయము రూ.6,39,540/లు మరియు గట్టుపైన స్వామివారి ఆలయ హుండీ ఆదాయము రూ.34,07,100/ లు మొత్తం 85 రోజులకు గాను రూ. 40,46,640/ లు (అక్షరాల నలభై లక్షల నలభై ఆరు వేల ఆరువందల నలభై రూపాయలు) లు మరియు అన్నదానము రూ.50,844/ లు (అక్షరాల యాభై వేల ఎనమిది వందల నలభై నాలుగు రూపాయలు) వచ్చియున్నవి.హుండీల లెక్కింపు కార్యక్రమంలో కె. భాస్కర్, అసిస్టెంట్ కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్. నవీన్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, పరిశీలకురాలు సుమతి, నల్లగొండ శ్రీ దుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, హెచ్.డి.ఎఫ్.సి., నల్లగొండ బ్రాంచి సిబ్బంది మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# 2.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

డిండి, అక్టోబర్ 10, ప్రభాతవార్త,



మండల కేంద్రమైన ఢిల్లీలో శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో డిండి పోలీస్ వారు పెట్రోలింగ్ డ్యూటీ లో భాగంగా చెరుకుపల్లి గ్రామ శివారుకు వచ్చేసరికి అక్కడ వీరికి ఎదురుగా ఒక అశోక్ లేలాండ్ వెహికల్ కలది. అనుమానాస్పదంగా వస్తుండటంతో వీరు దానిని ఆపి తనిఖీ చేయగా అందులో ఏడు బస్తాలలో పిడిఎస్ రైస్ బియ్యం నింపబడి అక్రమంగా తరలిస్తుండగా అట్టి డ్రైవర్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్టు డిండి ఎస్ఐ బాలకృష్ణ వెల్లడించారు.

# మండలంలోని పలు పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి

ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ 10

కేతపల్లి మండలం లోని వివిధ పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి కేతపల్లి మండలం స్పెషల్ ఆఫీసర్ గోపికృష్ణ డిఎం సివిల్ సప్లై , చెరుకుపల్లి పాఠశాలను సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాలల్లోని మౌలిక వసతులను పరిశీలించి అక్కడి విద్యార్థులను వారికి ఉన్న సమస్యలను తెలియజేయవలసిందిగా కోరడం జరిగినది. పదవ తరగతి విద్యార్థులు అందరూ కష్టపడి బాగా చదివి మంచి ఉత్తీర్ణత శాతంతో పాసవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కేజీబీవీ విద్యార్తినిలతో కలసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి ఆకవరపు రాజేంద్ర ప్రసాద్, కేజీబీవీ పాఠశాలలో ప్రత్యేక అధికారినీ ఎం,వసంత సి ఆర్ పి కంచర్ల మహేందర్ , ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.బిక్షపతి సందర్శించి వారికి ముఖ్య సూచనలు చేయడం జరిగినది. పదవ తరగతి ప్రతిరోజు స్పెషల్ క్లాసులు తీసుకుని విద్యార్థులు అందరూ బాగా చదివేలా ప్రోత్సహించి ఫలితాలు 100!! వచ్చేలా కృషి చేయాలని ఉపాధ్యాయులందరికీ సూచించారు. అలాగే పాఠశాలలో హాజరు శాతం మెరుగు పరచాలని, మధ్యాహ్నం భోజనం ఆన్లైన్ పనులన్నీ ఎప్పటికప్పుడే పూర్తి చేయాలని, నాణ్యతతో కూడిన భోజనాన్ని విద్యార్థులు అందరికీ అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ కేతపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వంటేపాక రఘు, ప్రాథమిక పాఠశాల కేతపల్లి ప్రధానోపాధ్యాయులు అశ్విని ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.



# రెగ్యులర్ వర్కర్‌ల డిప్యూటేషన్లు రద్దు చేయాలి

## ఎస్సీ సంక్షేమ హస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి..

### ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శంకర్

**నల్లగొండ, ప్రభాత వార్త అక్టోబరు 10 :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఎస్సీ డీడీకి కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కేంద్రకమిటీ సభ్యులు ఖమ్మం పాటి శంకర్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ హస్టళ్ళలో వున్న విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా లో వున్న ఎస్సీ సంక్షేమ హాస్టళ్ళ విద్యార్థిని, విద్యార్థుల కు పాఠశాలలు ప్రారంభమై 5 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు రాక అనేక మంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికి నూతన విద్యార్థుల కు కనీసం నోట్ బుక్స్, దుప్పట్లు, ఇప్పటికీ అందలేదన్నారు. నల్లగొండ జిల్లాలో పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ళలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అనేక అవస్థతలు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరు తో కాలయాపన చేస్తూ విద్యార్థుల హక్కు లను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద మధ్యతరగతి విద్యార్థుల బాగా చదువుకోవాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో వుండే విద్యార్థుల కు మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచామని చెప్పుతూనే విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని అన్నారు. తమరు పేద మధ్యతరగతి దళిత విద్యార్థుల సమస్యలు



ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి విద్యార్థుల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా లో త్రిపురారం,పెద్దవూర చండూరు,పి.ఏ.పల్లి, హాస్టల్ లో అక్కడ పనిచేస్తున్న రెగ్యులర్ వర్కర్లను వారి స్వార్థ ప్రయోజనాల కోసం వారికి అనుకూలంగా ఉన్న ప్రాంతాలకు డిప్యూటేషన్ పేరుతో వర్కర్లను మార్చడం వల్ల చండూరు,పెద్ద వూర, త్రిపురారం, పి.ఏ.పల్లి వసతి గృహాల్లో వర్కర్లు లేక విద్యార్థుల కు పాఠశాలల సమయానికి ఉదయం టిఫిన్, రాగి జావ, సాయంత్రం భోజనం సరైన సమయానికి అందుక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, తక్షణమే ఇట్టి సమస్యలు పరిష్కారం చేయాలని లేనిపక్షంలో పేద ,మధ్య తరగతి విద్యార్థుల ఏకం చేసి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

## రైల్వే ట్రాక్ కళాశాల ఎదుట బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా



**నల్లగొండ ప్రభాత వార్త అక్టోబరు 10:** బీసీ విద్యార్థి సంఘం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్ధర్ గౌడ్ డిమాండ్ చేశారు. బిసి విద్యార్థి సంఘంఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలో హైదరాబాద్ రోడ్డులో గల రైల్వే ట్రాక్ వద్ద రాస్తారోకో, జిల్లా కేంద్రంలో ఉన్న కళాశాలలు, పాఠశాలలు బంద్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ జనాభా తమాషా ప్రకారం బీసీలకు 42 శాతం కల్పిస్తూ జీవోలు చేసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, దాన్ని జీర్ణించుకోలేని కొన్ని అగ్రవర్ణాల శక్తులు కోట్ల కేసులు వేసి బీసీలకు 42!! రిజర్వేషన్లు రాకుండా అడ్డుకోవడం జరిగిందనీ ఆరోపించారు. దీన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు అన్ని జిల్లాలో ఉన్నటువంటి కళాశాలలు పాఠశాలలు బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని, ఇప్పటికైనా అగ్రవర్ణ నాయకులు ఎవరైతే కోర్టులో కేసులు వేశారో బీసీ వ్యతిరేకులుగా వారిని మేము చిత్రీకరించి వారి పైన పెద్ద పోరాటం చేసి కేసును ఉపసంహరించుకునే అంతవరకు ఉద్యమం చేస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా కోర్టులో కేసులు లకు ఎలాంటి చెక్కులు లేకుండా న్యాయ పరంగా పోరాటం చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. న్యాయబద్ధంగా మాకు దక్కాల్సిన వాటా కోసం మాత్రమే పోరాడుతున్నామన్నారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కారింగు నరేష్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పొగాకు రవికుమార్ యాదవ్, కన్నబోయిన రాజ్ కుమార్ యాదవ్, శ్రీకాంత్, తరుణ్, కొంపల్లి రామన్న గౌడ్, సాయి శివ, ప్రమోద్, సతీష్, మహేష్, పృథ్వీరాజ్, వెంకన్న , నరసింహ,నాగరాజు,ఆంజనేయులు, సాయికుమార్, అంజి పాల్గొన్నారు.

# ఎన్జీ కళాశాలలో లయన్స్ క్లబ్, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా ర్యాలీ

**నల్గొండ టౌన్ అక్టోబర్ 10, ప్రభాత వార్త:**

మనసు మంచిగా ఉన్నప్పుడే మానసికంగా, ఆరోగ్యంతో దృఢంగా ఉంటామని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్ మోహన్ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మానసిక ఆరోగ్య శ్రేయస్సు అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఎన్జీ కళాశాల లో లయన్స్ క్లబ్ లు వాకర్స్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ.. మనం మన శరీర ఆరోగ్యం కోసం వ్యాయామం చేస్తాము మంచి ఆహారం తింటాము అదేవిధంగా మన మనసుకు కూడా ఆరోగ్యంగా ఉండడానికి మనసు బాధను ఒత్తిడిని ఆందోళన చెందకుండా ఉండాలని అన్నారు. నిద్ర, వ్యాయామము, మంచి ఆహారము మనసుకు నచ్చిన పనులు చేయడము ఇవన్నీ మానసిక ఆరోగ్యాన్ని కాపాడడానికి ఎంతో అవసరమని అన్నారు. ప్రపంచంలో మానసిక ఒత్తిడికి గురై ప్రతి నాలుగు సెకండ్లకు ఒక ఆత్మహత్యకు గురవుతున్నారని, భారతదేశంలో ప్రతి ఏడు నిమిషాలకు ఒకరు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. లైన్స్ క్లబ్ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగా లయన్స్ క్లబ్ ద్వారా 300 జతల కంటి కార్నియాలు సేకరించామని, 50 వేల మందికి దృష్టి, మధుమేహ స్క్రీనింగ్ చేశామని, రెండు లక్షల 55 వేల మందికి 7 సెంటర్లలో మధ్యాహ్న భోజనం, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల కుటుంబ సభ్యులకు అల్పాహారము, ప్రభుత్వ మెడికల్ కళాశాలకు 6 మృతదేహాలను అందజేశామని, యువ వికాస్ ప్రోగ్రాం ద్వారా సుమారు 50వేల మంది విద్యార్థులను చేరుకొని పర్యావరణ కార్యక్రమంలో భాగంగా సుమారు 15 వేల మొక్కలు నాటామని అన్నారు. సమాజంపై




దీర్ఘకాల ప్రభావం చూపుతూ మానసిక ఆరోగ్య సమాజాలను నిర్మించడంలో లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 320 ఈ దృఢ సంకల్పంతో ఉందని అన్నారు. ఈ మెగా ర్యాలీలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారు ప్రసాద్, కోఆర్డినేటర్ బాచుపల్లి రవీందర్ రావు, ఉప గవర్నర్ లయన్ కె వి ప్రసాద్, జిల్లా రెండవ ఉప గవర్నర్ సతీష్ కుమార్ కోడె, జిల్లా జిఎస్టి కోఆర్డినేటర్ బాచుపల్లి రవీందర్ రావు, నిమ్మల పిచ్చయ్య, అశోక్ ఎర్ర మాద, ఆనందపు ఆదినారాయణ, ఊరుకొండ ప్రభాకర్ రెడ్డి, ఏదుల అంజిరెడ్డి, డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు, డాక్టర్ హరినాథ్, డాక్టర్ రాజిరెడ్డి, డాక్టర్ సుబ్బారావు, గానూతల సత్యనారాయణ రెడ్డి, మామిడి పద్మ, బండారు పుష్ప, యాస సరళ, కోట సరిత, జిల్లా ఇందిరా, పుట్టా వెంకన్న, జిల్లా దశరథ, బండారు రామలింగం, మారబోయిన చంద్రశేఖర్, వివిధ క్లబ్బుల ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, ట్రెజరర్లు పాల్గొన్నారు




# ఎస్ ఎల్ బి సి తెలంగాణ మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ కు షో కాజ్ నోటీస్

### విధుల పట్ల నిరక్ష్యంతో జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 10:** నల్గొండ జిల్లా కేంద్రం లోని ఎస్ ఎల్ బి సి కాలనీలో ఉన్న తెలంగాణ మైనారిటీ బాలుర రెసిడెన్సియల్ పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిఖంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా ప్రిన్సిపాల్ వేణు గోపాల్ పాఠశాల సమయంలో భోజనం కోసం బయటకు వెళ్లడం జరిగింది. అయితే నిబంధనల ప్రకారం రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ వసతి గృహం ఆవరణలోనే భోజనం చేయాలని నియమం ఉన్నప్పటికీ, ఆయన దానిని ఉల్లంఘించారు. దీంతోపాటు, పాఠశాల భవనం,ఆవరణ అపరిశుభ్రమైన స్థితిలో, సరైన నిర్వహణ లేని పరిస్థితులలో ఉండటంతో పాటు, ప్రధాన పరిపాలనా బాధ్యతలను నిర్వర్తించడంలో ప్రిన్సిపాల్ విఫలమైనట్లు కలెక్టర్ గుర్తించారు.అంతేకా కొందరు ఉపాధ్యాయులు సైతం పాఠశాల సమయంలో ఎలాంటి అనుమతి లేకుండా గైర్హాజరు అయినట్లు కలెక్టర్ గుర్తించారు.పై లోపాలన్నీ ప్రిన్సిపాల్ విధులలో తీవ్రమైన అలసత్వాన్ని, పర్యవేక్షణ లోపాన్ని ,క్రమశిక్షణారాహిత్యాన్ని సూచిస్తున్నా యని, ఇది ప్రభుత్వ నియంత్రణలో నడిచే ఒక రెసిడెన్షియల్ సంస్థకు ఆమోద యోగ్యం కాదని పేర్కొంటూ జిల్లా కలెక్టర్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్ కు షో కాజ్ నోటీస్ జారీ చేశారు. షో కాజ్ నోటీస్ కు( 3 )రోజుల్లో సరైన వివరణ ఇవ్వాలని లేదంటే క్రమ శిక్షణా చర్యలు తీసుకొంటామని కలెక్టర్ తెలిపారు.

# ఈ నెల 13 నుంచి యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 10:** ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా అమలులోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాష్ట్ర హై కోర్ట్ ఆదేశాలమేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం నిలిపివేసినందున ఈనెల 13 (సోమవారం) న ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల సమస్యల పరిస్కారం నిమిత్తం ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించదల్చుకున్న వారు సోమవారం వారి దరఖాస్తులను నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సమర్పించవచ్చని ఆమె స్పష్టం చేశారు .జిల్లా ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# వీలైనంత త్వరగా రైతుల ధాన్యాన్ని ఎగుమతి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు ఆదేశం

**నల్గొండ రూరల్ అక్టోబర్ 10, ప్రభాతవార్త:** నల్గొండ మండల పరిధిలోని ఆర్జాలబావి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతుల ధాన్యాన్ని వీలైనంత త్వరగా ఎగుమతి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కొనుగోలు సెంటర్లో మౌలిక వసతులతో పాటు రైతులకు ఇబ్బంది లేకుండా ఇతర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేష్, డిసిఓ పత్యా నాయక్, సీఈఓ అనంతరెడ్డి, ఎంఎఓ శ్రీనివాస్ మానిటరింగ్ అధికారి రాము, ఏఈఓ అబ్దుల్ వాసి సత్తార్ తదితరులు ఉన్నారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

బావండ్లపల్లి బాలరాజు

*రామన్నపేట, అక్టోబర్ 10(ప్రభాతవార్త):*

28న జరిగే కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావండ్లపల్లి బాలరాజు, రామన్నపేట మండల కార్యదర్శి ఎర్ర రవీందర్ లు పిలుపునిచ్చారు. సభకు సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం గీత కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతుందని, తాటి చెట్టు మీద నుండి పడి మరణించిన వారికి పది లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, సేఫ్టీ మోకులు అందించాలని, గీతన్న బీమా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి కేటాయించాలని, బెల్ట్ షాప్లు అరికట్టాలని, సొసైటీలో సభ్యత్వం కలిగి 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి పెన్షన్ 4000కు పెంచి ఇవ్వాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న చౌటుప్పల్ మండల కేంద్రంలో జరిగే కల్లుగీత కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కూనూరు మల్లేశం, కోశాధికారి మునుకుంట్ల లెనిన్, బాలగోని నరసింహా లగ్గోని యాదయ్య, బోయపల్లి రామలింగయ్య, గుండు లింగయ్య, గిరికల శంకరయ్య, వీరమల్ల ముత్తయ్య, వీరమల్ల నరసింహ, ఆకిటి స్వామి, గోపగోని గోపాల్, నరసింహ, గోపగోని శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.



## 42 శాతం ఇచ్చిన రిజర్వేషన్లను అమలుపరచాలి

*వలిగొండ అక్టోబర్ 10 ప్రభాతవార్త:*

42 శాతం ఇచ్చిన రిజర్వేషన్లను అమలుపరచాలని బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమ నేత బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శీను పిలుపుమేరకు విద్యాసంస్థల బంద్ చేయించి స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తాలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అనంతరం వలిగొండ అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సీ, బీసీలు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సాయిని యాదగిరి మాట్లాడుతూ బీసీలమంతా గత సంవత్సరాల నుండి పోరాటం చేసి సాధించుకున్న 42 శాతం రిజర్వేషన్లను తగ్గించాలని, రెడ్డి సంఘం నేతలు అడుగడుగునా అడ్డుకుంటున్న విషయం తెలిసినదే, ఇలాంటి సమయంలో బీసీలను 42 శాతం రిజర్వేషన్ లు రక్షి ంచుకోవడానికి క్షేత్రస్థాయిలో ప్రజాఉద్యమానికిపూనుకోవాల్సిన అవసరం ఏర్పడింది, రెడ్డి సంఘం వేసిన రిజర్వేషన్ల వ్యతిరేక పిటిషన్ రాష్ట్ర హైకోర్టులో విచారణకు రానున్నది కావున అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని బీసీ జాతినీ అవమానిస్తూ, మనకు రావాల్సిన రాజ్యాంగబద్ధమైన వాటను అడ్డుకుంటున్న రిజర్వేషన్ వ్యతిరేకులకు బుద్ధి చెప్పడానికి ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం సిపిఎం గర్దాసు నరసింహ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సుబ్బ దానయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్,ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్ మాదిగ, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, సిపిఎం నాయకులు కొండూరు సత్తయ్య, భవన నిర్మాణ కార్మికుల జిల్లా నాయకులు రాధారపు మల్లేశం, బొడిగె నవీన్, ఆలకుంట్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కోర్టు ప్రాంగణంలో అవగాహన సదస్సు

*రామన్నపేట, అక్టోబర్ 10 ప్రభాతవామ్తానసిక*

ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం రామన్నపేట కోర్టు ప్రాంగణంలో అవగాహన సదస్సు నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ మజీద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా సీనియర్ సివిల్ కోర్టు జడ్జి బి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్క మానవునికి మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమైనది అని,పుట్టుకతో వచ్చిన మానసిక వికలాంగులత్వమే కాదు సాఫీగా సాగుతున్న జీవితంలో ఎదురయ్యే సమస్యల వల్ల కూడా మానసికంగా అనారోగ్యం పాలవుతారన్నారు. ప్రతి వ్యక్తికి మానసికంగా, శారీరకంగా ఎటువంటి ఇబ్బందీ లేకుండా ఉండాలంటే రెండింటినీ బ్యాలెన్స్ చేసుకునే విధంగా ఉండాలని, ఏ ఒక్కటి కూడా సపోర్ట్ చేయకపోయినా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉంటాయని తెలిపారు. జీవితం ఎక్కడికో దారితీసి జీవితాలు కోల్పోయే అవకాశం ఉంటుందని సూచించారు. ఎవరైనా మానసికంగా అనారోగ్యంతో ఇబ్బందీ పడుతున్న వారికి సైకలాజికల్ గా చికిత్స అందితే వారి జీవితాలు సాఫీగా సాగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ రామదాసు, ఎన్.స్వామి, రమేష్, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కోర్టుల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలను మోసగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

చింతల వెంకటేశ్వర్ రెడ్డి

*బీబీనగర్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసగిస్తున్న విషయం బీఆర్ఎస్ పార్టీ మొదటినుండి చెబుతూనే ఉన్నదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవో ద్వారా రి రిజర్వేషన్ల ప్రక్రియ సాధ్యం కాదని మా పార్టీ పదేపదే చెప్తున్నామని అన్నారు. రేవంత్ రెడ్డి ఉత్త ప్రగల్భాలు తప్ప పని చేసింది ఏమీ లేదని అనేక సందర్భాల్లో తాము చెప్పినట్టు చెప్పారు. 9 షెడ్యూల్లో చేర్చితే తప్ప రిజర్వేషన్లు అమలు అనేది కాదని అన్నారు. హైకోర్టుకు, సుప్రీంకోర్టుకు బిసి మంత్రులు సాధించినది ఏమిటంటే ప్రశ్నించారు. ఇప్పటికైనా రిజర్వేషన్లపై మోసపూరితమైన మాటలు కాంగ్రెస్ నేతలు ఆపాలని హెచ్చరించారు. చట్టబద్ధమైన బీసీ రిజర్వేషన్ల అమలు కోసం బీఆర్ఎస్ చిత్తశుద్ధితో ఉన్నదని తెలిపారు. కేంద్రంతో బీసీ రిజర్వేషన్లు అమలుపై పోరాటానికి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు.బీసి మేధావులు సంఘం నాయకులు ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొనాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రచమల్ల శ్రీనివాస్,బొక్క జైపాల్ రెడ్డి, మల్లగారి శ్రీనివాస్ చింతల సుదర్శన్ రెడ్డి, మంచాల రవికుమార్, గుంటిమీది దయాకర్,గుంటిమీది అశోక్ పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్, జక్కి నాగేష్, మోతె మనోహర్ నాయకులు ఉన్నారు.






## దేవి శరన్నవరాత్రోత్సవాలలో లక్కీడ్రా విజేతకి ప్లాట్ రిజిస్ట్రేషన్

*భూదాన్ పోచంపల్లి,అక్టోబర్09, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని గౌస్ కొండ గ్రామంలో శ్రీ శివరామ దుర్గా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఏర్పాటుచేసిన లక్కీ డ్రాలో గెలుపొందిన చిట్యాల మండల పరిధిలోని వెలిమినేడు గ్రామానికి చెందిన రూపాని రాజు కి గురువారము చిట్యాల మండలంలోని చినకాపర్తి గ్రామంలో గల 150 గజాల ప్లాటును రిజిస్ట్రేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శ్రీ శివరామ దుర్గా కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గూడూరు ప్రమోద్ రెడ్డి , వెదిరే రాజిరెడ్డి, మర్రి నితిన్ రెడ్డి ,కళ్లెం రవీందర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

*భూదాన్ పోచంపల్లి,అక్టోబర్10, ప్రభాతవార్త*



:కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షులై ఇంద్రియాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పావురాల మహేందర్ లతా యాదవ్,బలరాం యాదవ్,దయాకర్ యాదవ్,శీను యాదవ్, బందారపు రాజశేఖర్ గౌడ్,కందాల వంశీ స్థానిక భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, టింగిల్కర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

*భువనగిరి రూరల్ అక్టోబర్ 10*



జిల్లా న్యాయ సేవప్రభాతవార్త:ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాయగిరిలోని సహృదయ వయో వృద్ధుల ఆశ్రమంలో జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్య చట్టం పరిధి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి లత మాట్లాడుతూ మానసిక వికలాంగులకు రాజ్యాంగ హక్కులు కల్పించబడ్డాయని వారి హక్కుల సాధికారతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, దీనికై జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ పథకం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లా మానసిక ఆరోగ్య అధికారి డా ప్రీతి స్వరూప్ మానసిక ఆరోగ్యం, వారికి అందించే వైద్య విధానం అంశాలపై తెలియచేశారు. వృద్ధాశ్రమంలో బొల్లేపల్లి పీహెచ్ సి డాక్టర్లు యామిని, మురళి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసి వృద్ధులకు వైద్య చికిత్సలు నిర్వహించి ఉచిత మాత్రలు అందజేశారు.ఈ కార్యక్రమములో సఖి కేంద్రం అడ్మిన్, సభ్యులు, వయో వృద్ధులు, నర్సింగ్ స్టాఫ్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రోడ్డెక్కిన బీసీ సంఘం నాయకులు

దిష్టిబొమ్మ దగ్ధం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్





*మిర్యాలగూడ అక్టోబర్ 10 ప్రభాతవార్త*

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై స్టే ను నిరసిస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలను బానిసలుగా చేస్తున్న పార్టీల నాయకులకు గుణపాఠం చెప్తామన్నారు. రాజకీయ పార్టీలో ఉన్న బీసీలు ఇకనైనా మేల్కొని మనకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడానికి రాజకీయ జెండాలు పక్కనపెట్టి బీసీలను సంఘటితంగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించేంతవరకు ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు , జక్కల నాగేశ్వరరావు యాదవ్,గాదెగోని మహేష్ గౌడ్, వినోద్,ఎర్రబెల్లి గంగాధర్, సురేష్ యాదవ్ ,రమేష్, కుకడపు సురేష్, లింగంపల్లి చిరంజీవి, సైదులు, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో రిజర్వేషన్ వ్యతిరేకుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్, నాగేశ్వరరావు, నరేష్ గౌడ్,జానపాటి రవి, సత్యనారాయణ, సత్య చంద్ర,గంట రాంబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లు అమలుకు కేంద్రంపై రాష్ట్రం ఒత్తిడి తేవాలి

. జూలకంటి రంగారెడ్డి

*మిర్యాలగూడ. అక్టోబర్ 10 ప్రభాతవార్త*



బీసీ రిజర్వేషన్ అమలులో కేంద్ర ప్రభుత్వం ఆటంకం కలిగించిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజకీయ ఉద్దేశంతోనే బీసీ రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డుకుందన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే అసెంబ్లీలో చర్చ పెట్టిందని ఆ సమయంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని గుర్తు చేశారు. అసెంబ్లీ ఆమోదంతో బిల్లును రాష్ట్రపతి, గవర్నర్ కు రాష్ట్ర ప్రభుత్వం పంపించిందని అక్కడ బిల్లు ఆమోదించకుండా కేంద్రం కావాలనే కాలయాపన చేస్తుందన్నారు. గవర్నర్ రాష్ట్రపతి ఆమోదం తెలిపితే కోర్టుకు వెళ్లే పరిస్థితి ఉండేది కాదన్నారు. కులగణన చేసిన తర్వాతనే అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టారని బిసి రిజర్వేషన్ మధ్యప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాలలో అమలవుతుందని తెలిపారు. ప్రజా ప్రతినిధుల చట్టం తీసుకొచ్చారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలే తప్ప ప్రజా ప్రయోజనాలు, సంక్షేమం పట్టిలేదని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న వారిని ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వానికి ముంగిట అనేక అవకాశాలు ఉన్నాయని, స్థానిక ప్రభుత్వాలు లేకపోవడం వల్ల గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర నుంచి వచ్చే నిధులు రాకుండా పోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. సత్వరమే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనికోసం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు గోవర్ధన, కోటిరెడ్డి, అరుణ, నాగేందర్, చారి తదితరులు పాల్గొన్నారు.

# అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదు

*మిర్యాలగూడ. అక్టోబర్ 10 ప్రభాతవార్త*

ప్రవక్త మహమ్మద్ ముస్తఫా సల్లెల్లాహు అలైహివసల్లంను అవమాన పర్చే, కించపర్చే అనుచిత వ్యాఖ్యలు చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక డి ఎస్పీ కె.రాజశేఖర్ రాజుకు జమైతే ఉలేమాయే హింద్ మిర్యాలగూడ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజసింగ్ వ్యాఖ్యలతో ముస్లింల మనోభావాన్ని, మనస్సులను గాయపరచిందని పేర్కొన్నారు. గతంలో ఎన్నో సార్లు ఇలాంటి వ్యాఖ్యలు చేయడంతో ఆయన జైలుకు పోవడం జరిగిందన్నారు. ఆయనపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉలేమా జిల్లా ఉపాధ్యక్షుడు మోలానా మొహమ్మద్ మగ్దూమ్,



నియోజకవర్గం అధ్యక్ష, సహాయ కార్యదర్శులు ముఫ్తి మొహమ్మద్ రియాజ్, మోలానా మహమ్మద్ జావెద్, ముఫ్తి మొహమ్మద్ నజ్ముద్దీన్, ముఫ్తి మహమ్మద్ ఇస్హాక్ సలీం, రఫీయుద్దీన్, ఆశ్రఫ్, ఉబైద్, ఎండి.మొయిజ్, ఇలియాస్ ఖాన్, మహమూద్ అలీ, అల్తాఫ్ మస్జిద్ కమిటీ బాధ్యులు ఎంఎ.మతిన్, మహబూబ్అలీ బాబ, అహ్మద్ చావుష్ పాల్గొన్నారు.

## మిర్యాలగూడ




# ఆర్టిఐ దరఖాస్తులపై అవగాహన కలిగి ఉండాలి

ఎంపీడీవో శేషగిరి శర్మ

*మిర్యాలగూడ అక్టోబర్ 10 ప్రభాతవార్త*



ఆర్ టి ఐ దరఖాస్తులపై కార్యాలయ సిబ్బంది పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని మిర్యాలగూడ ఎంపీడీవో శేషగిరి శర్మ అన్నారు. శుక్రవారంమండల ప్రజా పరిషత్తు కార్యాలయం లో సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఏపిఎం లు సమాచారం కోసం వచ్చిన దరఖాస్తులను పరిష్కారం చేయాలని సూచించారు. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్న పౌరుడికి 30 రోజులలో సమాచారం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరిండెంట్ పి కరుణాకర్ రావు. ఏపిఎం దిలీప్ కుమార్, ఏపీవో సూర్య నాయక్. ఈసీ కళావతి. పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సోమయ్య గౌడ్

*హుజూర్ నగర్‌టౌన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ పట్టణానికి చెందిన బిల్డింగ్ వర్కర్స్ యూ నియన్ నాయకుడు ఎలక సోమయ్య గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, ములకలపల్లి పద్మ రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా ఎన్నిక య్యారు. సిఐటియు అనుబంధ తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర 4వ మహాసభలు అక్టోబర్ 8, 9 తేదీలలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో నిర్వహించారు. ఈ మహాసభలలో హుజూర్ నగర్ పట్టణానికి చెందిన యల్క సోమయ్య గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మహిళా కార్మిక నాయకురాలు ములకలపల్లి పద్మ ను రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా ఎన్నుకున్నారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన యల్క సోమయ్య గౌడ్ శుక్రవారం పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ రాష్ట్ర ఉపాధ్యక్ష బాధ్య తలు అప్పగించిన నాయకత్వా నికి ధన్యవాదాలు తెలిపారు లేబర్ కోడ్ ల రద్దు, కార్మికుల హక్కుల పరిరక్షణ, వెల్ఫేర్ బోర్డు నిధులను నిజమైన కార్మికుల సంక్షేమానికి వినియోగించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎల్క సోమయ్య గౌడ్ ములక లపల్లి పద్మ లకు పట్టణ సంఘం కార్యాలయంలో ఘనంగా శాలు వాల తో సన్మానించి అభినంద నలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పట్టణ కమిటీ ప్రధాన కార్య దర్శి కొమర రాజు పల్లెపు రామ కృష్ణ నకిరేకంటి అంజయ్య కంచుపాటి రాంబాబు, దారా శామ్, అంజయ్య, వీరబాబు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ విద్యా విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎంఈఓ బాలు నాయక్

*మిర్యాలగూడ అక్టోబర్ 10 ప్రభాతవార్త*

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో డిజిటల్ లెర్నింగ్ పై మూడు రోజుల గణిత భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ ముగింపు కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్, మండల విద్యాధికారి లావూరి బాలునాయక్ , కోర్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి ్మ లు మాట్లాడుతూ విద్యార్థులకు ఏఐ కృత్రిమ మేధస్సు, పైథాన్, ఆడినో యునో కోడింగ్ ఆధారిత విద్యను అందించడం కోసం ప్రభుత్వం ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. విద్యార్థులకు విద్యాబోధనలో ఎంతో గాను ఉపయోగపడుతుందన్నారు.పూర్వం పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు అప్పటి గురువులు పండ్లు, కాయగూరలు,జంతువులు, పక్షుల గురించి పాఠాలు చెప్పేప్పుడు పండ్లు, కాయగూరలను తెప్పించి వారికి చూపించేవారన్నారు.కూడికలు, తీసివేతలు చెప్పేప్పుడు గోలీలు, రాళ్లను తీసుకుని వివరించేవారని తెలిపారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు చదవడమే రావడం లేదని, ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిజిటల్ విద్యా విధానాన్ని ప్రోత్స హిస్తున్నాయ న్నారు. ప్రస్తుతం పిల్లల్లో డిజిటల్ పాఠాలు చూడటం, వినడంపై విద్యార్థులు చాలా ఆసక్తి చూపిస్తున్నారని తెలిపారు. శిక్షణలో రిసోర్స్ పర్సన్ లు మాధవి, డి ఉ మారా ణి, జ్యోతి, సువర్ణ లతోపాటు గణిత, భౌతిక శాస్త్ర ఉపాధ ్యాయులు, రాష్ట్ర ఉత్తమ



ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్, సైదిరెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీశైలం, తావూరియా, ఉపేందర్, ప్రశాంతి, సంతోష్,స్పందన, శ్రీనివాస్ రెడ్డి, పండిత్ రెడ్డి, రాంరెడ్డి, సునంద,పార్వతి, నాగ లత,పద్మ, వెంకట మహేశ్వర్, శేఖర్ రెడ్డి,పుష్ప, తదిరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు ప్రజల ఆయుధం





నేరేడుచర్ల అక్టోబర్ 10 ప్రభాత వార్త

సమాచార హక్కు ప్రజల ఆయుధమనిడిఐఈఓభాను నాయక్ అన్నారు, ఆయన శుక్రవారం నేరేడుచర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమాచార హక్కు 2005 వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో పారదర్శకత, జవాబుదారితనం ఉండేందుకు ప్రతి పౌరుడు తన కావలసిన సమాచారాన్ని స్వేచ్ఛగా పొందేందుకు సమాచార హక్కు చట్టాన్నిప్రతిఒక్కరువినియోగించుకోవాలని అన్నారు. సమాచార హక్కు చట్టంపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని, తమ వంతుగా చట్టంపై అవగాహన కల్పించి ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ శాఖలు,ప్రభుత్వ రంగ సంస్థల నుంచి మనకు అవసరమైన ఎలాంటి సమాచారం అయినా ఒక దరఖాస్తు ద్వారా సులభంగా పొందవచ్చని అన్నారు. సమాచార హక్కు చట్టం ఒక ఆయుధం లాంటిదని, ఆయుధానికి పదును పెడితే ఏదైనాసాధించవచ్చని. యువత సమాచార హక్కు చట్టంపై ఎక్కువదృష్టి పెట్టి వినియోగించుకోవాలన్నారు. విద్యార్థి దశ నుండే అన్ని చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని. పరీక్షలు సమీపిస్తున్నందున కష్టపడి చదవాలన్నారు. ఇంటర్మీడియట్ వ్యవస్థలో ఎఫ్ ఆర్ ఎస్ పద్ధతిని అమలు చేస్తున్నామని తెలిపారు, ప్రభుత్వ కళాశాలలో సీసీ కెమెరాలు కూడా ఉన్నాయని, విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్నారు. మంచి ఫలితాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ఇన్ చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ అధ్యాపకులు డాక్టర్ మద్దిమడుగు సైదులు, ప్రణతి, నరసింహారావు, శ్రీనివాసులు, నరసింహ చారి,నరేందర్, గణేష్, ప్రసాద్,సునీత, అంజయ్య, వీరు,వెన్నెల, లైబ్రరీయన్ జానకిరామ్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది బి అన్వేష్, సుశాంత్ కుమార్, దుర్గయ్య, మముదబేగం, శ్రీనివాసరావులు పాల్గొన్నారు

# నిర్మాణం పూర్తి కాకముందే అధ్వాన స్థితికి చేరిన రహదారి

## రహదారి నిర్మాణంలో పాటించని నాణ్యత ప్రమాణాలు పట్టించుకోని అధికారులు





నేరేడుచర్ల అక్టోబర్ 10 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి నుండి సోమవారం కల్లూరు క్రాస్ రోడ్డు నిర్మాణ పనులు నాసిరకంగా చేపడుతుండడంతో నిర్మాణం పనులు పూర్తి కాకుండానే అధ్వాన స్థితికి చేరింది, మండలంలోని చిల్లేపల్లి నుండి కల్లూరు క్రాస్ రోడ్డు వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి 20 కోట్ల రూపాయలు మంజూరు కాగా నిర్మాణ పనులు చేపట్టి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పనులు పూర్తికాక ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు, నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతూండడమే కాకుండా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రహదారి నిర్మాణం పనులు జరుగుతుండడంతో నిర్మించిన కల్వర్టుల గునలు పగిలిపోవడం రహదారి గుంతల మయం అవుతుండడంతో ప్రయాణికులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, రహదారి నిర్మాణ పనులు నత్త నడకన సాగడం నాణ్యత లోపంగా చేపట్టడంతో నిర్మించిన కల్వర్టులు రహదారి దెబ్బతినడం చేపట్టని రహదారి గుంతలమయం కావడంతో ప్రయాణికులు వాహన చోదకులు ప్రయాణించలేని స్థితిలో ఉన్నారు, సంబంధిత ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని డబల్ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత పరంగా త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు

# ధాన్యం లోడుతో వెళ్తున్న లారీ బోల్తా..



హుజూర్ నగర్ రూరల్ , అక్టోబర్ 10 , ప్రభాత వార్త : వరిధాన్యాన్ని తరలిస్తున్న ఓ లారీ బోల్తాపడి 50 వడ్ల బస్తాలు నీటి పాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు హుజూర్ నగర్ మండలంలోని అమరవరం గ్రామం నుంచి శుక్రవారం వడ్ల లోడుతో వెలుతున్న డిసియం లారీ శ్రీనివాసపురం శివారులో కాలవలో బోల్తాపడింది . రెండు గ్రామాల మధ్యన అసంపూర్తిగా నిర్మితం అవుతున్న బ్రిడ్జి ఉంది . లారీ వేరే మార్గంలోకి వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో డ్రైవర్ లారీని ప్రక్కనే ఉన్న గూనలతో తాత్కాలికంగా నిర్మించిన లో లెవల్ కల్వర్టు పై నుండి వెళ్లడంతో కుంగి గూనలు పగిలి పోవడంతో లారీ అదుపుతప్పి బోల్తా పడింది . ఈ ఘటనలో డ్రైవర్‌కు గాయాలు కాగా సమయానికి 108 అందుబాటులో లేకపోవడంతో మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి తన వాహనంలో డ్రైవర్ ను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు . కాగా ఈ ప్రమాదంలో 50 వడ్ల బస్తాలు నీటి పాలయ్యాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 66 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 2022 సంవత్సరంలో మంజూరు చేయగా కాంట్రాక్టర్ పనులు నత్త నడకన చేస్తుండటంతో బ్రిడ్జి నిర్మాణం అసంపూర్తిగా మిగిలింది. అమరవరం ,అంజలిపురం ప్రజలే కాకుండా మటంపల్లి మండలం లోని పది గ్రామాల ప్రజలు ఈ మార్గం గుండా నే నిత్యం వందలాదిమంది ప్రయాణిస్తుంటారు . బ్రిడ్జి వద్ద వాహనదారులు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు . సమీపంలోని గ్రామాలనుంచి 15 స్కూల్ బస్సులు బ్రిడ్జి మీద ప్రమాద కరంగా రాకపోకలు సాగిస్తున్నవి .ఇటీవల కురిసిన భారీ వర్షాల వరద తాకిడికి బ్రిడ్జి కు పోసిన మోరం మట్టి వర్షపు నీటి లో కొట్టుకు పోవడంతో బ్రిడ్జి మీద ప్రయాణం మరింత ప్రమాదకరం గా మారింది . ఇకనైనా ఎలాంటి భారీ ప్రమాదాలు జరగకముందే కాంట్రాక్టర్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు .

# వైస్ ఛాన్సలర్ రాజశేఖర్‌కి ఘన సన్మానం



హుజూర్ నగర్ రూరల్ , అక్టోబర్ 10 , ప్రభాత వార్త :

మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన డా. బెల్లంకొండ రాజశేఖర్ ఇటీవల ఏపీ లోని యోగి వేమన విశ్వ విద్యాలయ వైస్ ఛాన్స్ లర్ గా నియామకం అయ్యారు. శుక్రవారం లింగగిరి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంప్లెక్స్ హెచ్. ఎం.పెనుకొండ శ్రీనివాస్ హాజరై డా. బెల్లం కొండ రాజశేఖర్ కి శాలువా తో సన్మానించారు .ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంకొండ రాజశేఖర్ కష్టపడి సాధించిన ఈ విజయం యువతకు ప్రేరణ నిస్తుందని ,విద్యా రంగంలో కృషి ప్రశంసనీయమైనదని అన్నారు. డా. బెల్లంకొండ రాజశేఖర్ మాట్లా డుతూ తన విజయానికి తోడ్ప డిన గురువులు, కుటుంబ సభ్యులు, స్నేహి తులకు తనకి తక్కిన గౌరవాన్ని అంకితం ఇస్తున్నట్లు పేర్కొన్నారు .ఈప్రాంతవిద్యార్థుల అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యా యురాలు జి.ధనలక్ష్మి , తృ నాజీమా, ఇందిరాల జ్యోతి, చందు విద్యా ర్థులు, స్నేహితులు,




# వైభవంగా సంకష్టహర చతుర్థి అభిషేకములు అర్చనలు



మేళ్లచెర్వు అక్టోబర్ 10 ప్రభాత వా

స్థానిక శ్రీ అరకల గణపతి ఆలయంలో శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత,శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి సువర్ణకాలనీలో వేంచేసియున్న గణపతి ఆలయంలో ప్రినగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ విజయ గణపతి ఆలయంలో శుక్రవారం సంకష్ట హర చతుర్థిఅభిషేకములు, అర్చనలు, గణపతి హోమములు వైభవంగా జరిగాయి. శ్రీ దుర్గాదేవి ఆలయంలో,శ్రీ గోదా భూనీల సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ,వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవార అభిషేకములు సామూహిక కుంకుమార్చనలు, మంగళహారతులు దైవనామ స్మరణ భజనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, యాతవాకిళ్ళ భాను కిరణ్ శర్మ, సుదర్శనం,ప్రసాద చార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాద చార్యులు, చెట్లూరివాసుదేవా చార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజీ వెంకట నారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లిపవన్ కుమార చార్యుల అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం బాధాకరం



హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :

స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 43!! రిజర్వేషన్ ను హైకోర్టు కొట్టి వేయడం బాధాకర మని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని బీసీ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లపై బీసీలకు జరిగిన అన్యా యంపై బీసీల సత్తా ఏమిటో చూపించాల్సిన సమయం ఆస న్నమైందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ స్పందన తరువాత బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణ య్య ఆదేశాల మేరకు కార్యా చరణ ఉద్యమం ఉంటుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బీసీలకు రాజకీయ న్యాయం అందించే దుకు అన్ని పార్టీలు బీసీలకు మద్దతుగా నిలబడి పార్లమెంటు లో బిల్లు ఆమోదం పొందేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వ ర్లు,ఎరగాని గురుస్వామి కాలువ వెంకటేశ్వరరావు, బండి నాగేశ్వర రావు, కర్నే కృష్ణ, శెట్టి శ్రీనివాస్, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, కంబాల సీత మ్మ, కొత్తూరి బ్రహ్మాచారి, చిలక రాజు చిన సైదులు, గొట్టె అంజనేయులు, చిలక రాజు పెద్ద సైదులు, కాల్వ పెద్ద వెంకటేశ్వ రావు, ఎస్.కె సైదా పాల్గొన్నారు

# నక్ష ప్రకారం 50 ఫీట్ల రహదారి నిర్మించాలి

నేరేడుచర్ల అక్టోబర్ 10 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో 50 ఫీట్ల రహదారి ని నక్ష ప్రకారం నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు, బచ్చలకూరి ప్రకాష్ ఇంటి దగ్గర నుండి శిశు మందిర్ వరకు నక్ష ప్రకారం 50 ఫీట్ల రహదారి ఉండగా కొలతలను తారుమారు చేస్తూ తక్కువ గా నిర్మాణ పనులు చేపట్టారని అధికారులు స్పందించి 50 ఫీట్ల రహదారిని 50 ఫీట్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు

# రైతులకు క్షమాపణ చెప్పి , పదవికి గుడిపాటి రాజీనామా చేయాలి

మదర్‌డైరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్ డిమాండ్

**రాజాపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**

బాధ్యతాయుతమైన పదవిలో ఉండి, సంస్థకు వెన్నెముక లాంటి పాడి రైతులతో నిర్లక్ష్యంగా మాట్లాడిన మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి వెంటనే రైతులకు క్షమాపణ చెప్పి పదవికి రాజీనామా చేయాలని మదర్ డైరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం రాజాపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మదర్‌డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి పాలసొసైటీ చైర్మన్‌లందరికీ క్షమాపణలు చెప్పాలని, తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన పాడి రైతులు, చైర్మన్ కి ఫోన్ చేసి బకాయి 8 బిల్లులు కావాలని, దసరా పండుగ ఉందని అడిగగా అసహనంతో చైర్మన్ మాట్లాడడం ఎంతవరకు న్యాయమన్నారు. మదర్‌డైరీ మునిగినా తేలిన నాకేం సంబంధం అని గుడిపాటి మధుసూదన్‌రెడ్డి మాట్లాడడం బాధ్యతా రాహిత్యమేనన్నారు. పూర్వపు పని చేసిన వారి అడుగు జాడల్లో నువ్వు నడవకుండా తానే సంవత్సరాలు కాపాడుతున్నట్లు చైర్మన్ చెప్పడం శోచనీయమని, ఇదివరలో గుత్తా జితేందర్‌రెడ్డి 13 సంవత్సరాలు



చైర్మన్ గా కొనసాగి హుందాగా వ్యవహరించారన్నారు. ప్రతి ఒక్కరూ తన మార్కును చూపెట్టి సంస్థలో పేరు సంపాదించుకున్నారని, ఇదివరలో సంస్థకు చైర్మన్ గా పనిచేసినవారు ఇలా ఎప్పుడు మాట్లాడలేదని భాస్కర్ గౌడ్ గుర్తు చేశారు. పదవికి గౌరవం ఇవ్వని మధుసూదన్ రెడ్డి చైర్మన్‌సీట్ కి అనర్హుడని, వెంటనే రాజీనామా చేయాలని రాజపేట మండల పాడి రైతుల సంఘం తరపున సంధిల భాస్కర్ గౌడ్ డిమాండ్ చేశారు.

## తుర్కపల్లి మండలంలో బంద్ విజయవంతం

**తుర్కపల్లి , అక్టోబర్ 10, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలు బీసీసంఘం నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ గౌరవాధ్యక్షుడు పనగట్ల రాజనర్సయ్య మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నెంబర్ 9 ని బలహీనంగా రూపొందించిందని ఆరోపిస్తూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ బందు పిలుపు నిచ్చిందని అట్టి బంద్ ను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో చెల్లదంటూ కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న ఎవరు బీసీలను మోసం చేసిన ప్రభుత్వంపై బంద్ నిర్వహణకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కోడూరు కొమరయ్య, పగిడిపల్లి నరేష్, మహదేవుని శ్రీనివాస్, చింతపండు చంద్రమోళి, గంధం నాగరాజు, లోకుల రవి ,పనిగట్ల లక్ష్మణ్, తునికి కృష్ణ, పాముల వెంకటేష్, భూసాని వెంకటేష్, పనిగట్ల సుభాష్, గ్రామ యూత్ అధ్యక్షుడు సిద్దంకి మురళి, కుమ్మ అశోక్ ,ఇటుకపల్లి బాల శంకర్, సోషల్ మీడియా కన్వీనర్లు దొంతుల సతీష్, మహమ్మద్ సర్వర్ పాషా, రావుల వెంకటేష్ పాల్గొన్నారు.

## ఆటో పల్టీ.. విద్యార్థులకు గాయాలు

బస్సు సౌకర్యం లేక విద్యార్థుల ప్రమాద యాత్ర

**ఆలేరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**



ఆలేరు మండలం కొలనుపాక గ్రామ సమీపంలో శుక్రవారం ఉదయం ప్రమాదవశాత్తు ఒక ఆటో పల్టీ కొట్టిన ఘటన చోటుచేసుకుంది. సోమారం గ్రామం నుండి కొలనుపాక పాఠశాలకు విద్యార్థులను తీసుకువెళ్తున్న ఆటో ఈ ప్రమాదానికి గురైంది. స్థానికుల వివరాల ప్రకారం, ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు కాగా, మరో ఎనిమిది మంది విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గాయపడిన వారిని ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ రాజపేట, ఆలేరు రహదారి దెబ్బతిని, గుంతలతో నిండిపోయింది. బస్సు సర్వీసులు లేకపోవడంతో మా పిల్లలు ఆటోల్లో ప్రమాదకరంగా ప్రయాణించాల్సి వస్తోంది అని తెలిపారు. ఈ ఘటనపై కొలనుపాక గ్రామ బస్టాండ్ వద్ద గ్రామస్తులు నిరసన తెలిపారు. సంబంధిత అధికారులు రహదారి మరమ్మతులు, బస్సు సర్వీసులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

## రైతు మేక వెంకటేశ్వర్ రెడ్డి III వ రక్తదానం

**రాజాపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**



రాజాపేట మండలం నమిల గ్రామానికి చెందిన జిల్లా ఉత్తమ సేంద్రియ రైతు, రెడ్‌క్రాస్ సొసైటీ సన్మాన గ్రహీత, మాజీ ఆత్మ డివిజన్ చైర్మన్ మేక వెంకటేశ్వర రెడ్డి శుక్రవారం 111వ, సారి రక్త దానం చేసి మరో ప్రాణాన్ని నిలిపి తన మానవత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం అపోలో ఆసుపత్రి జూబ్లీహిల్స్ లో 111వ సారి (71 సార్లు రక్తదానం+40 సార్లు సింగిల్ డోనర్ ప్లేట్లెట్స్) రక్తదానం చేశారు. భువనగిరి నందనం గ్రామవాసి రావి రవీందర్ రెడ్డి కి అత్యవసరంగా సింగిల్ డోనర్ ప్లేట్లెట్ అవసరం ఉండడంతో వెంటనే వెళ్లిన వెంకటేశ్వర్ రెడ్డి ఎస్ డి పి డొనేట్ చేసారు.

## రాజాపేట శోభకు విజయనిర్మల ఫిలింఫేర్ అవార్డు

**రాజాపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రానికి చెందిన పబ్బోజు శోభారానికి గురువారం హైదరాబాదులో విజయనిర్మల ఫిలింఫేర్ అవార్డు ప్రధానం చేసి సత్కరించారు. గ్లోబల్ ఫైన్ ఆర్ట్స్ అండ్ యోగా ఎడ్యుకేషన్ అకాడమీ మల్లెపూల వెంకటరమణ చేతుల మీదుగా విజయనిర్మల ఫిలింఫేర్ అవార్డు శోభ అందుకున్నారు. యోగ గురువులు, సినీ ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు యాదగిరీశుని సన్నిధిలో హైకోర్టు జస్టిస్

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని హైకోర్టు జస్టిస్ అప్రేష్ కుమార్ సింగ్ శనివారం దర్శించు కోనున్నారు. శ్రీ స్వామివారికి పూజలు చేసిన అనంతరం భువనగిరికి వెళతారు అక్కడ ఏర్పాటు చేయనున్న జిల్లా కోర్టు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. జిల్లా జడ్జితో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కార్యక్రమ నిర్వహణ స్థలాన్ని పరిశీలించారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

**రాజాపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**

రాజపేట మండలం బేగంపేట రెవెన్యూ పరిధిలోని వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గురువారం రాత్రి పోలీసులు పట్టుకోగా ఎస్సై అనిల్ కుమార్ కేసు నమోదు చేశారు. ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు.

# యాదగిరి గుట్ట వార్త

## పాత గుట్టలో శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణోత్సవం

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**



శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీపూర్వగిరి లక్ష్మీనరసింహస్వామి వారి పాతగుట్ట దేవాలయంలో శుక్రవారం శ్రీస్వామివారి నిత్యకళ్యాణమహోత్సవ కార్యక్రమం, సేవఊరేగింపు అత్యంతభక్తి శ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొనగా భక్తులు మొక్కులు చెల్లించుకుని శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఆశీర్వచనం చేశారు.

## గౌటె ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

**రాజాపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**



రాజాపేట లో శుక్రవారం గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన నెహ్రూ నగర్ లోని కడవేర్గు బాలమణి కుటుంబానికి ఫౌండేషన్ అధినేత గౌటె లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మాజీ సర్పంచ్ ఆడపు ఈశ్వరమ్మ శ్రీశైలం, చుంచు నారాయణ, వెంకటేష్, నారాయణ, సున్నంబట్టి రాజు, వరిమడ్ల కనకయ్య, గౌటే ప్రశాంత్, గౌటే కృష్ణ, గౌటే అరుణ్, గౌటే భాస్కర్ తదితరులున్నారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా లక్ష్మణ్ కు కృతజ్ఞతలు చెప్పారు.

## రెవిన్యూ గ్రామ సభలు సద్వినియోగం చేసుకోవాలి

**ఆలేరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన భూభారతి రెవిన్యూ గ్రామ సభలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్.ఐ. పూర్ణచందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రహదారి బంగ్లాలో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సేవా పోర్టల్‌లో సాదా బైనాములు 2020 దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియ ప్రస్తుతం జరుగుతోంది. అందరూ అవసరమైన పత్రాలు సమర్పించి ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో జి పి ఓ శ్రీనివాస్, సిబ్బంది కొత్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చౌరస్తాలు బీసీ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

*తిరుమలగిరి అక్టోబర్ 10 ప్రభాతవార్త*



బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు విధించిన స్టే ను నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శీనన్న పిలుపుమేరకు గురువారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బిసి కుల సంఘాల ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, బీసీ నాయకులు, మరియు సామాజిక ఉద్యమ నాయకులు పాల్గొని. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల బిల్లు అసెంబ్లీలో తీర్మానం చేసి ఆ బిల్లును అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపి, అ బిల్లును గవర్నర్ కు పంపి రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా చూడాలని ఆ బిల్లును కేంద్రానికి పంపితే, కేంద్ర ప్రభుత్వం ఆ బిల్లుపై పార్లమెంటులో చర్చించకుండా, నిరక్ష ్యం చేయడం జరిగిందనిఅన్నారు. ఆ బిల్లును నిరక్ష ్యం చేయవద్దు అని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై ఎంతో ఒత్తిడి తెచ్చి న ఏ మాత్రం కూడా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకువచ్చి గవర్నర్ కు పంపడం జరిగిందన్నారు. మళ్లీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేటి తీర్మానం చేసి ఆర్డినెన్స్ తీసుకొని వస్తే ఆర్డినెన్స్ కూడా పక్కకు పెట్టడం జరిగిందని, మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం 42!! రిజర్వేషన్లపై జీవో నెంబర్ 9 ని తీసుకుని వస్తే గవర్నర్ ఆ జీవోను కూడా పక్కకు పెట్టడం జరిగిందని అన్నారు. స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్ల జీవో 9ను రద్దు చేయాలని కోరుతూ రెడ్డి జాగృతి నాయకులు హైకోర్టులో పిటిషన్ వేయడంతో 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం జరిగిందని, ఈ స్టే బీసీ వ్యతిరేక చర్యగా భావించాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం జనాభా లెక్కల్లో కులాల వారిగా సేకరించి బీసీల యొక్క జనాభా 56.33!! తేలిన చట్టబద్ధంగా కులగణన జరిగిన గాని, బీసీ రిజర్వేషన్ వ్యతిరేకులు న్యాయస్థానాల్లో పిటిషన్ వేయడం ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఓసి జనాభా ఎనిమిది శాతం ఉన్న ఈడబ్ల్యూఎస్ 10!! అమలుపరచడం జరుగుతుందని ఈ డబ్ల్యూ ఎస్ విషయంలో బీసీలు ఏ రోజు కూడా కోర్టులో పిటిషన్ వేయలేదని, బీసీల రిజర్వేషన్ల వచ్చేసరికి అగ్రవర్ణాలకు చెందినటువంటి, కొందరు కోర్టులో పిటిషన్ వేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను, బీసీ కుల సంఘాలతో అఖిలపక్షాలను ఏర్పాటు చేయాలని, ఆ జీవో అమలు కావాలంటే రాష్ట్రంలో ఉన్నటువంటి బిజెపి పార్టీ ప్రజా ప్రతినిధులు రాష్ట్ర అధ్యక్షులు గవర్నర్ దగ్గర వెళ్లి బిల్లుపై చర్చించి ఆమోదం అయ్యే విధంగా చూడాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి బీసీల ఓట్లు కావాలంటే బీసీల బిల్లుకు అసెంబ్లీలో మద్దతు తెలపడం కాదు బయట కూడా మద్దతు తెలిపితే మీ పార్టీకి తెలంగాణలో తిరిగే అవకాశం ఉంటదని అదే విధంగా రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కూడా బీసీల పక్షాన పోరాడాలని లేకపోతే మీ రాజకీయ పార్టీలకు శంకరగిరి మాన్యాలు పట్టిస్తారని అన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు డ్రామాలాడుతున్నాయని ఒక పార్టీపై ఇంకొక పార్టీ నెట్టు వేసుకుంటూ బీసీలను బలి పశువులు చేస్తున్నారని అన్నారు. ఇప్పుడు చేస్తున్న నిరసన ఆరంభం మాత్రమే భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాలను ఐక్యం చేసుకుంటూ పెద్ద ఎత్తున ఉద్యమం చేసి 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేదాకా పార్టీలను, జెండాలను, పక్కకు పెట్టి పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్మినేని సతీష్ కుమార్, సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు,మాజీ కౌన్సిలర్లు ఒత్తుల శ్రీనివాస్, గిలకత్తుల రాము గౌడ్, చిర్రబోయిన హనుమంతు యాదవ్, సామాజిక ఉద్యమ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కందుకూరి ప్రవీణ్, పనిగిరి మాజీ సర్పంచ్ గట్టు నరసింహారావు, సిపిఐ పార్టీ నియోజవర్గ ఇన్చార్జి ఎల్లంల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగాల దానయ్య, సామాజిక ఉద్యమకారుల పత్తేపురం యాదగిరి, పద్మశాలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి చింతకింది సోమనారాయణ, తిరుమలగిరి పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు చింతకింది మురళి, తిరుమలగిరి మండల రజక సంఘం అధ్యక్షులు పులిమామిడి సోమన్న, పులిమామిడి బిక్షం, పులిమాటి వెంకన్న, జై భారత్ బీసీ సంఘం అధ్యక్షులు దుస్సా రాం మూర్తి, ముదిరాజ్ సంఘం నాయకులు చింతకాయల సుధాకర్, సూర్యాపేట జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, బీసీ సంక్షేమ సంఘం తిరుమలగిరి అధ్యక్షుడు పట్టణ అధ్యక్షులు, ముద్దంగుల యాదగిరి, కళాకారులు బూరుగుల ప్రభాకర్, మేరు సంఘం నాయకులు గూడూరు వెంకన్న, యాదగిరి,శ్యామల రమేష్, వెంకన్న, కడెం మల్లయ్య, చిలకల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బి. సి వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

*తుంగతుర్తి. అక్టోబర్ 10. ప్రభాత వార్తా స్థానిక సంస్థలైన*

ఏం. పి.టి. సి , జెడ్.పి.టి. సి .సర్పంచ్ ఎన్నికల్లో బీసీ వర్గాలను మోసం చేసిందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బి. సి వర్గాలకు 42!!శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి శాసనసభ ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించి అధికారం లోకి వచ్చిన ఆనంతరం ఆ వర్గాలను మోసం చేసే నాటకం లో భాగంగా ఎన్నికల నోటిఫికేషన్ ఇప్పించి. కోర్టులో రిట్ వేసిన వాళ్ళతో కనీసం మాట్లాడి పిటిషన్ విత్ డ్రా చేయించాలనె ప్రయత్నం ఏమాత్రం ప్రభుత్వం వైపు నుండి చేయక పోను ప్రతి పక్ష పార్టీలను బదనామ్ చేసి పబ్బం గడుపుకుందామనే ప్రయత్నం చేసి కోర్టు లో స్టే వచ్చే విధంగా చేయడం జరిగిందనీ అన్నారు. వివిధ కారణాలతో ఎన్నికలు వాయిదా వేస్తూ వచ్చిన ప్రభుత్వం. మరోసారి బి. సి వర్గాలను మోసం చేస్తూ ఎన్నికల వాయిదాకు ప్రభుత్వం పాల్పడిందనీ అన్నారు. పార్లమెంట్ లో 9వ షెడ్యూల్ లో చేర్చకుండా ప్రజలను ఎన్ని రోజులు మభ్య పెడతారని అసెంబ్లీ లో బిల్లు పై చేర్చ సందర్భంగా కే.టీ ఆర్ స్పష్టంగా నిలదీయడం జరిగిందనీ అన్నారు. ఆరు గ్యారెంటీలా పేరుతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ. రిజర్వేషన్ పేరుతో బి. సి వర్గాలను మోసం చేసిందనీ, ఇలాంటి మోసకారి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీని ఏ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన తగిన శాస్తి చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని అన్నారు

## వాహన అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించవద్దు

**ఎస్ఐ అజయ్ కుమార్**

*మోతె, అక్టోబర్ 10 ప్రభాతవార్త.*




..కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం వాడడం మోటారు వాహన చట్టరీత్యా నేరమని ఎస్ఐ అజయ్ కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలో జాతీయ రహదారిపై వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లాక్ ఫిలిం వెనుక నేర సంఘటనలు చోటుచేసుకున్న సందర్భాలు ఉన్నాయని, ప్రజల భద్రత దృష్ట్యా ఇలాంటి ఫిలిం వాడకాన్ని నిరోధించడమే లక్ష ్యంగా చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు.తనిఖీల్లో గుర్తించిన కార్ల అద్దాలపై ఉన్న బ్లాక్ ఫిలిం తొలగించామన్నారు.

## పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యత

*తుంగతుర్తి. అక్టోబర్ 10ప్రభాతవార్త.*



పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని సివిల్ జడ్జి ఎండి. గౌస్ పాషా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రం చేసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు యువత, ప్రజలకు అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఈ!!కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞానసుందర్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



సూర్యాపేట వార్త

## ప్రభుత్వ కళాశాలకు బీరువా వితరణ



*తిరుమలగిరి అక్టోబర్ 1 0 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షులు గొట్టిపర్తి వెంకటేశ్వరరావు బీరువాను విరాళంగా ఇచ్చి తన యొక్క గొప్ప మనసును చాటాడు.. మానవత్వంతో ప్రభుత్వ కళాశాలకు బీరువాను బహూకరించిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మృత్యుంజయ్ అభినందనలు తెలియజేసి ఆయనను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ ఇంగ్లీష్ అధ్యాపకులు బాల్తా శ్రీనివాస్ మరియు తెలుగు సీనియర్ ఉపన్యాసకులు గుండగాని శ్రీనివాస్ మరియు అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల మండల నూతన కమిటీ ఎన్నిక

*తుంగతుర్తి. అక్టోబర్ 10. ప్రభాత వార్తతెలంగాణ*



రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ సంఘం మండల నూతన కమిటీని శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవ ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల నూతన కమిటీ అధ్యక్షుడిగాపాలవరపుసంతోష్ ,కార్యదర్శిగా పి. పుల్లయ్య,కోశాధికారిగా డి. మాధవరావు ,అసోషియేట్ అధ్యక్షులుగా బి. ఇంద్రసేనారెడ్డి ,ఉపాధ్యక్షులుగా కె. కృష్ణారెడ్డి ,మహిళా ఉపాధ్యక్షురాలుగా జి. లక్ష మ్మమ్మ ,జాయింట్ సెక్రెటరీగా జి. సోమయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా పి. విజయమ్మ ,పబ్లిసిటీ సెక్రెటరీగా సిహెచ్. కర్ణాకర్, జిల్లా కౌన్సిలర్లుగా జి. దాసు ,పి. పురుషోత్తంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తమవంతు కృషి చేస్తామని అన్నారు.

## వైద్య సిబ్బందికి ప్రతినెల ఒకటవ తేదీన జీతాలు ఇవ్వాలని నిరసన

*తుంగతుర్తి . అక్టోబర్10ప్రభాతవార్త.*

వైద్య విధాన పరిషత్తులో పనిచేస్తున్న వైద్య సిబ్బందికి ప్రతినెల ఒకటవ తేదీన జీతభత్యాలు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం ఏరియా ఆసుపత్రి ఎదుట సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల నెల ఈ ఎమ్ఐలు కట్టలేని పరిస్థితుల్లో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో నర్సింగ్ ఇంచార్జ్ ఆఫీసర్ అరుణ కుమారి ,కరుణాకర్, సువర్ణ ,నాగమణి, కవిత ,ఉపేంద్ర ,సంధ్య ,సుజిత ,అరుణ ,పూలమ్మ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ వార్త



# విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిన ప్రభుత్వం

*హుజుర్ నగర్ టౌన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :*



విద్యారంగాన్ని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించ్చిందని, విద్యా విద్యార్థి సమస్యలను పరిష్కరించకుండా నిరక్ష్యం చేయడం సహించరాని విషయం అని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్య క్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణం లో జరిగిన ఎస్ఎ ఫ్ఐ పట్టణ కమిటీ సమావేశం లో అయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా విద్యా రంగం అభివృద్ధి పురోగతి లేద న్నారు. పేద విద్యార్థులకు చదువును దూరం చేసే కుట్ర జరుగుతుందని అన్నారు. గత ఆరు సంవత్సరాల నుండి విద్యా ర్థులకు రావాల్సిన స్కాల ర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు రూ 8,600 కోట్లు పెండింగ్ లో ఉన్నాయన్నా రు. గత ఈ ప్రభుత్వం నిరక్ష్యం మూలంగా విద్యార్థులు ఉపకార వేతనాలు రాక చదువులకు దూరం అయ్యే పరిస్థితి ఉంద న్నారు. స్కాలర్షిప్ల రాకపోవడం తో ప్రైవేట్ కళాశాలలు వేల రూపాయలు ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్స్ ఇస్తామని వారిని ఇబ్బందుల పాలు చేస్తు న్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షే మ వసతి గృహాలు, గురుకు లాలు పక్కా భవనాలు లేక అద్దె భవనాలలో విద్యార్థులు చాలీచాలని వసతులతో కాలం వెళ్ళదీస్తున్నారని, మెస్ కాస్మో టిక్ ఛార్జిలు పెండింగ్లో ఉండడం తో అర్ధకాలితో పస్తులుండాల్సి న పరిస్థితి నెలకొందన్నారు, ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదులు, టాయిలెట్స్, మంచి నీరు, కరెంట్ సౌకర్యాలు లేకుం డా ఎన్నో పాఠశాలలు ఉన్నా యని వెంటనే సమస్యలు తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం యదేచ్చగా కార్పొరేట్ ప్రైవేటు విద్యను ప్రోత్స హిస్తూ కోట్ల రూపాయల దోపిడీకి అవకాశం కల్పిస్తుంద న్నారు. వెంటనే విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్క రించాలని లేని పక్షం లో ఎస్ఎఫ్ ఐ ఆధ్వర్యంలో సమర శీల పోరా టాలు నిర్వహిస్తామని ప్రభుత్వా న్ని హెచ్చరించారు అనంతరం ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీని 20 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. పట్టణ అధ్యక్ష కార్యద ర్శులు గా చవగాని ప్రదీప్ గౌడ్, నందిపాటి లోహిత్, ఆఫీస్ బేర ర్స్ గా పవన్, సాకేత్, నవనీత్, జగన్ సింగ్, షరీఫ్, రాకేష్ తో పాటు ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయ కులు పల్లె వెంకట్ రెడ్డి, ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు పులుసు శ్రవణ్, నాయకులు వీరబాబు, నవీన్ తధితరులు పాల్గొన్నారు.

# పునరుద్ధరించే పనులలో విద్యుత్ సిబ్బందిగాలి వాన బీభత్సం

**.... అప్పన్నపేటలో 24 గంటల పాటు నిలిచిపోయిన కరెంట్ సరఫరా పునరుద్ధరించిన ట్రాన్స్కొ సిబ్బంది**

*గరిడేపల్లి, అక్టోబర్10, ప్రభాతవార్త*

:గరిడేపల్లి మండలంలో గురువారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. గరిడేపల్లి నుంచి అప్పన్నపేట వెళ్లే ప్రధాన రహదారి వెంట ఉన్న మూడు విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. మరికొన్ని స్తంభాలు ఒరిగిపోయాయి. దీంతో సుమారు 24 గంటల పాటు పాత, కొత్త అప్పన్నపేట గ్రామానికి కరెంటు పూర్తిగా నిలిచిపోయింది. ట్రాన్స్కొ సిబ్బంది మండల ఏఈ సాయి కృష్ణ ఆధ్వర్యంలో ఒరిగిపోయిన స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు వేసి, ఒరిగిన స్తంభాలను సరిచేసి విద్యుత్ తీగలు ఏర్పాటు చేశారు. గరిడేపల్లి సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా జరిగే ప్రధాన లైన్ కు సంబంధించిన ఒక స్తంభం ఊరికి పోయింది. ఆ స్తంభం పొలాల మధ్య ఉండటంతో దాని స్థానంలో కొత్త స్తంభం వేసే పరిస్థితి లేకుండా పోయింది. విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసే మిషన్ పొలంలోకి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో పనులు నిలిచిపోయాయి. అప్పటికే 24 గంటల పాటు కరెంటు లేకపోవడంతో గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీని దృష్టిలో పెట్టుకొని ట్రాన్స్కొ సాయి కృష్ణ సిబ్బందితో కలిసి ప్రత్యామ్నాయ చర్యల ద్వారా తాత్కాలికంగా గ్రామానికి కరెంటు సరఫరా అందించారు. కరెంటు సరఫరా రావటంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయంపై ఏ ఈ సాయి కృష్ణ మాట్లాడుతూ శనివారం పొలం మధ్యలో ఉన్న స్థంబాన్ని తొలగించి సిబ్బంది ద్వారా స్తంభాన్ని నిలబెట్టేందుకు అవసరమైన చర్యలను తీసుకుంటామని ఆయన తెలిపారు. అప్పటివరకు తాత్కాలికంగా ప్రత్యామ్నాయ ఫీడర్ ద్వారా అప్పన్నపేట గ్రామానికి కరెంటు సరఫరా అందిస్తున్నట్లు ఆయన వివరించారు.



# ఈదుర గాలులకు లేచిపోయిన రేకులు

**నష్టపోయిన పేద కుటుంబం**

*గరిడేపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త :*

మండలంలోని అప్పన్నపేట గ్రామంలో గురువారం రాత్రి వచ్చిన ఈదురు గాలులు కొద్దిసేపు బీభత్సం సృష్టించింది. విపరీతంగా గాలులు, వర్షం రావడంతో కొత్త అప్పన్నపేట గ్రామంలో కొంతమంది ఇళ్ల పైకప్పులు లేచిపోయాయి. కొమ్మరాజు లక్ష్మి ఇంటి పైకప్పు రేకులు పూర్తిగా లేచిపోయాయి. గాల్లోకి లేచిన రేకులు దూరంగా ఖాళీ స్థలంలో పడడంతో ప్రమాదం తప్పింది. వీటితోపాటు లక్ష్మి ఇంటిలో ఉన్న విలువైన సామాగ్రి దెబ్బతిన్నాయి. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు బాధిత కుటుంబాన్ని సందర్శించి నష్టాన్ని అంచనా వేశారు. బాధితురాలు కొమ్మరాజు లక్ష్మి మాట్లాడుతూ ఈదురుగాలి తాకిడికి సుమారు మూడు లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈదురు గాలులతో నష్టపోయిన లక్ష్మి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని మాజీ వార్డు సభ్యులు మదారు కోరారు.



# 108 సిబ్బందికి రెయిన్ కోట్లుస్వేట్టర్లు పంపిణీ

*నేరేడుచర్ల అక్టోబర్ 10 ప్రభాతవార్త*



ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్ జన్మదినం సందర్భంగా శుక్రవారం నేరేడుచర్లలోలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 108 అత్యవసర సేవల సిబ్బందికి రెయిన్ కోట్లు స్వెటర్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలోలైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్లు బట్టు మధు, లయన్ చల్లా ప్రభాకర్ రెడ్డి క్లబ్ అధ్యక్షుడు కీత కనకరావు, ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షులు యడవల్లి సత్యనారాయణ రెడ్డి, జిలకరరామస్వామి, కందిబండ శ్రీనివాసరావు, సభ్యులు మూలగుండ్ల వెంకటరెడ్డి, శావయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను వంచిస్తున్న రేవంత్ సర్కార్

*పరకాల అక్టోబర్ 10 (ప్రభాత వార్త)*

హైకోర్టు స్టే ఇవ్వడం రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలను వంచించడానికి చేసిన ప్రయత్నంలో భాగమని మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ పై ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 9 పై హైకోర్టు స్టే విధించినట్లు తెలిపారు. ప్రభుత్వం జీవో నంబర్ 9 చట్టబద్ధత చేయడంలో విఫలమైందన్నారు. కేవలం బీసీలను మభ్య పెట్టడానికి మాత్రమే 42 శాతం రిజర్వేషన్ పేరుతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వ్యక్తిగత లాభం కోసం రేవంత్ రెడ్డి ఆడిన డ్రామా తేలిపోయిందన్నారు. రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల మీద నిజంగా చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో చట్టసభలో 9 షెడ్యూల్లో చేర్చడానికి తమ పోరాటాన్ని కొనసాగించాలన్నారు. తెలంగాణ హైకోర్టులో ఈ జీవో చెల్లదని తెలిసి బీసీలను మోసం చేయడానికి అబద్ధపు జీవో 9ను తీసుకువచ్చి గత నాలుగు నెలలుగా డ్రామాలు చేసి విఫలమైందన్నారు. హైకోర్టు స్టే ప్రభుత్వ నిజస్వరూపానికి ప్రభుత్వం బీసీలకు ఇచ్చే 42 శాతం మీద వారి నిజాయితీ తేలిపోయిందన్నారు. అబద్ధపు జీవోలతో బీసీలను మోసం చేయకుండా చట్టబద్ధత కోసం 9 షెడ్యూల్లో చేర్చడం కోసం ప్రభుత్వం ఇప్పటికైనా నిజాయితీని నిలుపుకోవాలని చెప్పారు.

# సమాజ శ్రేయస్సుకై మానవతా కృషి అన్న అంశం పై సదస్సు

*ధర్మసాగర్ అక్టోబర్ 10 (ప్రభాతవార్త):*

ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నోబెల్ బహుమతులు 2025 సమాజ శ్రేయస్సుకై చేసిన మానవతా కృషి అను అంశంపై విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం మానవతా విలువలను చాటడం సమాజ అభివృద్ధిలో విద్య శాస్త్ర పాత్రను అవగాహన చేయడం లక్ష్యంగా శుక్రవారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రధాన వక్తగా జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర పర్యావరణ విభాగం కన్వీనర్ ధర్మ ప్రకాష్ విచ్చేసి మాట్లాడుతూ 2025 సంవత్సరానికి గాను వైద్యశాస్త్రం భౌతిక శాస్త్రం రసాయన శాస్త్రం సాహిత్యం శాంతి విభాగాలలో ఎంపికైన శాస్త్రజ్ఞుల విజేతల కృషిని విద్యార్థులకు తెలియజేసి ఈ శాస్త్రీయ ఆవిష్కరణలు రచనలు మానవ జీవితాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయో అవి ప్రపంచశాంతికి ఆరోగ్యానికి సుస్థిర అభివృద్ధికి ఎలా దోహదపడుతున్నాయో వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవితా దేవి సురేష్ పద్మజ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ నాయకుల అక్రమ అరెస్ట్

*సూర్యాపేట టౌన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*


బీసీ42 రిజర్వేషన్లను వ్యతిరేకించిన రెడ్డి జాగృతి నాయకుల పై అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చట్ట పద్ధతి ప్రకారం బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు చట్టపద్ధతిలో పోకుండా తప్పుడు మార్గంలో కుట్రపూరితంగా వెళ్లి హైకోర్టుకు పోవడానికి అవకాశం కల్పించి అదే రెడ్డి సామాజిక వర్గంతో కేసులు వేయించడం వల్ల నిన్నటి రోజున 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడం జరిగింది. ఈ విషయాన్ని బీసీ సంఘాలన్నీ కూడా ఒక నిర్ణయానికి వచ్చి బీసీలకు వ్యతిరేకంగా హైకోర్టుకు వెళ్లిన వారిపై తెలంగాణ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానని మేనిఫెస్టోలో పెట్టి రెండు సంవత్సరాలు అయినా కూడా పట్టించుకోకపోవడం వల్ల బీసీ సంఘాలు అనేక ఉద్యమాలు చేసి ఒత్తిడి తీసుకురావడం జరిగింది. స్థానిక సంస్థలలో బీసీ ఓట్లు పడవని ఉద్దేశంతోటి కుట్రపూరితంగా ఏదో బీసీలకు రిజర్వేషన్లు ఇస్తున్నామని బీసీలను నమ్మబలికించి తుతు మంత్రంగా శాసనసభలో బిల్లు పెట్టి ఈ బిల్లుకు అన్ని పార్టీలు ఆమోదం తెలపడం



జరిగింది. కానీ చట్టబద్ధంగా రాజ్యాంగాన్ని మార్చి 9 షెడ్యూల్లో పెట్టే విధంగా ప్రయత్నం చేయకుండా పార్లమెంటు సమావేశాల్లో తమ ఎంపీలను బీసీ రిజర్వేషన్ల బిల్లుపై మాట్లాడమనీ చెప్పకుండా అఖిలపక్ష కమిటీని ప్రధానమంత్రి వద్దకు తీసుకెళ్లకుండా జంతర్ మంతర్ లో ధర్నాలు చేస్తున్నారు ు. అరెస్ట్ అయిన వారు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శిలు భూపతి నారాయణ గౌడ్, దాసరి వెంకన్న యాదవ్, కోడి లింగయ్య యాదవ్, జక్కుల రామచందర్ యాదవ్, గంగాధర జానకి రాములు తదితరులు ఉన్నారు.

# సూర్యాపేట జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యనిర్వాహక సభ్యుడిగా నవీన్

*తిరుమలగిరి అక్టోబర్ 10 ప్రభాతవార్త*



జిల్లా తిరుమలగిరి మండలం కోట్టియ్య నాయక్ తండ గ్రామ పంచాయతీ ఇస్లావత్ నవీన్ సూరాృపేట జిల్లా వాలీబాల్ అసోసి యేషన్ కార్యనిర్వాహక సభ్యుడిగా సభ్యుడిగా ఎన్నికయ్యారు ఎన్నిక కమిటీకి స హకరి ంచిన గండూరి ప్రకాష్ కు మరియు అధ్యక్షుడు నాగరాజు ఉపా ధ్యక్షుడు గడ్డం వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలుపుతూ గత ఐదు సంవత్సరాల నుంచి గ్రామీణ ప్రాంతంలో ఎన్నో క్రీడా కార్యక్రమాలు నిర్వహించి సమర్ క్యాంపులు నిర్వహించి ఎంతో మంది విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దినందుకు దక్కిన గౌరవం అని భావిస్తూ ఇక ముందు తిరుమలగిరి మండలంలో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆయన అన్నారు.

# పొగాకు రహిత తెలంగాణ కోసం యువత సహకరించాలి

*నాగారం అక్టోబర్ 10 ప్రభాత వార్త*

పొగాకు రహిత తెలంగాణ కోసం యువత సహకరించాలని డాక్టర్ ఎనగందుల నాగరాజు అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పొగాకు రహిత యువత అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా యువత పొగాకు ఉపయోగించడం వల్ల శారీరకంగా అనేక వ్యాధులకు గురి అవుతారని పేర్కొన్నారు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాని కి కూడా ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు యువత పొగాకు ఉపయోగించడం వల్ల పక్కన ఉన్న పిల్లలు గర్భిణీలకు అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని పేర్కొన్నారు ఈ



కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ విమలమ్మ ఎం పి హెచ్ ఏ ఎఫ్ నాగమ్మ ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వర్ చారి ఉపాధ్యాయులు దీప సిద్ధ రంగ చారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# 102 సంవత్సరాల మహిళ మృతి.

*తిరుమలగిరి అక్టోబర్ 10 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రముఖ వ్యాపారవేత్త కీర్తిశేషులు బండారు కృష్ణమూర్తి సతీమణి బండారు లింగమ్మ 102 సంవత ్సరాలు వృద్ధాప్య సమస్యలతో హైదరాబాదులో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం నాడు మరణించారు తిరుమలగిరిలో పేరుగాంచిన ప్రముఖ వ్యాపారస్తులు కీర్తిశేషులు బండారు రామచంద్రయ్య కోడలు బండారు లింగమ్మ ఈ ప్రాంతంలో సుదీర్ఘ కాలం పాటు జీవించిన ఏకైక మహిళగా గుర్తింపు పొందారు తిరుమలగిరిలో అనేక ధార్మిక కార్యక్రమాలు ఈమె నిర్వహించారు వీరి ఆకస్మిక మృతికి సంతాపం తెలిపిన వారిలో బిజెపి నాయకులు దీన్ దయాల్ తిరుమలగిరి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు పాలెపు చంద్రశేఖర్ హైదరాబాదుకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఓం ప్రకాష్ రామకృష్ణ బండారు దయాకర్ మా శెట్టి ప్రసాద్ తదితరులు అంత్యక్రియలలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

.జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు.

*సూర్యాపేట, అక్టోబర్10, ప్రభాతవార్త:*

సోమవారం నాటికి జిల్లాలో అన్ని ధాన్యం కొనుగోలుకేంద్రాలు,ప్రారంభించాలని, జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావుఅధికారులనుఆదేశించారుక్రవారం,సమీకృత జిల్లా,కార్యాలయాల ,సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఆయన ఖరీఫ్ 202526 సీజన్ కి సంబంధించి ధాన్యం సేకరణపై అధికారులతో సమావేశం,నిర్వహించారు.ప్రస్తుతానికి జిల్లాలో 298 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ఆమోదం తెలిపామని అన్ని,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోని సోమవారం లోపు ప్రారంభించాలని,ఇంకా ఎక్కడైనా అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశానికి డి ఎస్ ఓ మోహన్ బాబు,జిల్లామార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ,డి సి ఓ పద్మ, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, ఏ పిడి సురేష్, ఏ డి ఎం బెనర్జీ, ఏ ఎస్ ఓ శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, సిబ్బందితదితరులు,హాజరయ్యారు.

# స్థానిక సంస్థల ఎన్నికల పై హై కోర్టు స్టే తో ఆశవహుల్లో నీరుగారిన ఉత్సాహం

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్ 10(ప్రభాత వార్త)*

జాజిరెడ్డిగూడెం మండలంలోని జడ్పీటీసీ, ఎనిమిది ఎంపీటీసీ స్థానాలకు నోటిఫికేషన్ మరియు నామినేషన్ ప్రక్రియ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఎంపీడీఓ మరియు తహసీల్దార్ ఆధ్వర్యంలో విడుదల చేసి నామినేషన్ ప్రారంభించిన కొద్ది గంటలలో హై కోర్ట్ స్టే తో నిలిపివేయడంతో ఆశవహులు చాలా నిరుత్సాహపడ్డారు. నామినేషన్ కి అన్ని ఏర్పాట్లు చేసుకొని అనుకోకుండా ఆగిపోవడం తో ఇంకా ఏమి జరుగుతుందో అని డోలాయమన స్థితిలో వున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వం సరియైన వాదనలు కోర్ట్ కి సమర్పించి స్టేను రద్దు చేయాలనీ అఖిల పార్టీ సభ్యులు కోరుకుంటున్నారు.

# బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

..జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి



*మోతె అక్టోబర్ 10 ప్రభాత వార్త..*

గ్రామాల్లో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి అన్నారు. శుక్రవారం మండలము లోని సిరికొండ గ్రామం లో బిజెపి జెండా ఆవిష్కరణ చేసి, విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్నారు. మండలంలోని వివిధ పార్టీల నుండి బిజెపిలోకి చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీజేపీతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని దేశం అభివృద్ధి, సమగ్రత ,ప్రజా సంక్షేమ దిశ గా ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, కనగల నారాయణ, తుక్కాని మన్మధరెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు శంకర్ నాయక్ ,దామిడి గోపాల్ రెడ్డి, గట్టికొప్పుల వీరారెడ్డి, సతీష్, తాళ్ల నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెరుగు మధు, ఫణి నాయుడు, భానోతు శ్రీను నాయక్, ఉప్పల చారి, రామచంద్రయ్య, సైదా నాయక్, పృధ్వి, శ్రీను నాయక్, రంగ నాయక్, మల్సూ ర్ నాయక్, రవి నాయక్, నాగం వెంకటేశ్వర్లు, కొడిసె వెంకన్న, మైనంపాటి శ్రీనివాస్ రెడ్డి, జానయ్య గౌడ్, లింగయ్య, సత్యం, కళ్యాణ్, కృష్ణ మూర్తి, నర్సింగ్ నాయక్, రాజా, శ్రీను ఎ నాయక్, తదితరులు, పాల్గొన్నారు...

# వాహన అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించవద్దు

సీఐ వెంకటయ్య ట్రాఫిక్ ఎస్సై సాయిరాం

*సూర్యాపేట టౌన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



:కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం వేయించడం మోటారు ట్రాన్స్ఫర్ చట్టరీత్యా విరుద్ధం అని సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య అన్నారు, జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించి గుర్తించిన కార్లకు బ్లాక్ ఫిలిం తీపిస్తున్నట్లు తెలిపినారు. బ్లాక్ ఫిలిం వెనుక నేర సంఘటనలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. వీటిని నిర్మూలించడంలో భాగంగా ఈరోజు సూర్యాపేట పట్టణ పోలీసులు మరియు సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గుర్తించిన కార్లకు బ్లాక్ ఫిల్మ్ ని తీసివేయడం జరిగినది అని. కావున వాహనదారులు సహకరించగలరు, ఎవరు కూడా బ్లాక్ ఫిలిం ఉపయోగించవద్దు సీఐ కోరారు.కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.

# మురుగు కదలదు... దుర్వాసన వీడదు

*పెన్ పహాడ్, అక్టోబర్ 10 ( ప్రభాతవార్త )*

: మండల పరిధిలోని లింగాల గ్రామాల్లో సీసీ రోడ్లుకు సైడు కాలువలు లేక అంతర్గత రోడ్లన్నీ మురికి కూపాలుగా దర్శనమిస్తున్నాయి అని గార్లపాటి శివారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీంతో నడిచేందుకు పాదచారులకూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా డ్రైనేజీలు అన్ని ప్రాంతాలలోనూ, పూర్తిగా చెత్తాచెదారంతో పూడిపోయి మురికి నీరు ముందుకు కదలని పరిస్థితి ఏర్పడింది. వర్షపు నీరు, ఆవాసాల్లోని మురికి నీరు మొత్తం డ్రైనేజీల నుంచి పలు ప్రాంతాలలో పైకి తన్నుకొస్తోంది. మురికినీరు వెళ్లే దారి లేక నీరంతా రోడ్డుపైకి వస్తోంది. చిన్నపాటి వర్షానికి కూడా నీరు నిలిచి రోడ్లన్నీ చెరువులను, కుంటలను తలపిస్తున్నాయి అని గార్లపాటి శివారెడ్డి తెలిపారు. అధికారులు స్పందించి మురికి నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.

# ఒగ్గు ఎల్లయ్య పార్థివ దేహానికి నివాళులు

*పెన్ పహాడ్, అక్టోబర్ 10 ( ప్రభాతవార్త )*



మండల కేంద్రానికి చెందిన ఒగ్గు ఎల్లయ్య గురువారం రాత్రి అనారోగ్య కారణంతో మృతి చెందగా శుక్రవారం వారి పార్థివ దేహానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒగ్గు ఎల్లయ్య మరణం బాధాకరం అని ఆయన మృతి కుటుంబానికి తీరనిలోటని వారు పేర్కొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు చెన్న గాని రాంబాబు గౌడ్, ఒగ్గు రవి, మాజీ ఉప సర్పంచ్ సైదులు, నాగయ్య, వెంకన్న, రాములు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. అక్టోబర్ 10 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి ృ చెంచులక్ష్మి ృ సమేత శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ ృనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది,



## సమాచార హక్కు చట్టం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

*నేరేడుచర్ల అక్టోబర్ 10 ప్రభాతవార్త*

సమాచార హక్కు చట్టం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ అన్నారు. శుక్రవారం స్థానికజానపహాడ్ రోడ్డులో ఆటో డ్రైవర్లు కు సమాచార హక్కు చట్టం, మానవ హక్కుల ఉల్లంఘన పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు సమాచార హక్కు తెలుసుకునే బాధ్యత ఉందని , ఫోక్సో హక్కు చట్టం గురించి కుడా తెలుసుకోవాలని,ఆటోలు నడుపుతున్న ప్రతి ఒక్కరూ ఆటోలకు చెందిన అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని, రోడ్లపై పోలీసులు కనబడితే ఆటోలను దూరంగా ఉంచకుండా, తమ ప్రయాణాలు సాఫీగా సాగించుకోవాలని, ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ఆటోకు చెందిన డ్రైవింగ్ లైసెన్స్ తప్పకుండా పొందాలని, ఆటోలకు పొల్యూషన్ సర్టిఫికెట్, ఆర్‌సీ కార్డుతోపాటు, బీమా కూడా చేయించాలన్నారు. ఆటోలు తమకు మాత్రమే కాకుండా అందులో ప్రయాణిస్తున్న వారి ప్రాణాలకు కూడా రక్షణగా బీమా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఆటో డ్రైవర్లుతదితరులు పాల్గొన్నారు.



## బీసీలకు రిజర్వేషన్ తోనే రాజకీయ న్యాయం సాధ్యం

*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



:బీసీలకు 42 శాతం రిజర్వే షన్తోనే రాజకీయ న్యాయం అందుతుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించా యని గవర్నర్ వెంటనే ఆ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ లో అన్ని పార్టీలు ఆమోదిం చిన బిల్లు పై శాసనసభ వెలుపల రాజకీయాలు చేయడం తగదన్నారు. బిజెపి, బిఆర్ ఎస్ పార్టీలు స్పష్ట మైన విధానంతో బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమో దం తెలిపి బీసీల హక్కుల ను కాపాడాలన్నారు. బీసీ కుల గణన ప్రకారం దామా షా ప్రాతినిధ్యం హక్కులు ఇవ్వడం న్యాయమేన్దన్నా రు.స్వాతంత్రం అనంత రం బీసీ కులగణన జరిపి రాష్ట్ర ప్రభుత్వం 42!! రిజర్వేషన్లు అందించడం స్వాగతిస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంక టేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర కౌన్సి ల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంక టేశ్వర్లు, నాయకులు య ల్లావుల రమేష్, జక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## 42 శాతం రిజర్వేషన్ పై కోర్టు స్టే ఇవ్వడం దురదృష్టకరం

*హుజూర్ నగర్ రూరల్ ,అక్టోబర్ 10 ,ప్రభాతవా*

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై కోర్టు స్టే ఇవ్వడం దురదృష్టకరమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం బూరుగడ్డ గ్రామ అధ్యక్షులు యరగాని గురుస్వామి అన్నారు.శుక్రవారం మండల పరిధిలో బూరుగడ్డ గ్రామంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం తర్వాత నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ కోర్టు విధించిన స్టే పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిస్పందన బట్టి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు భవిష్యత్ కార్యాచరణ ఉంటుందన్నారు. నాలుగు వారాలు కోర్టు స్టే విధించడం దురదృష్టకరమన్నారు.ఇటువంటి పరిస్థితుల్లోనే బీసీలంతా ఏకతాటిపై నిలిచి సత్తా చాటాలని,అన్ని పార్టీలు బీసీలకు మద్దతుగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆకుల గోపి , బత్తిని వెంకటేష్, కోలా హరీష్, తాళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## బూరుగడ్డ దేవాలయం లో ఘనంగా గోపూజ

*హుజూర్ నగర్ రూరల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మి ృ నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో శుక్రవారం ఉదయం స్వామి వారికి కుంకుమ పూజ కార్యక్రమం, దేవాలయంలో గోమాత కు గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమానికి సహకరించిన ములుగు భాస్కర్ ,వీణ ,జూలకంటి ఉపేందర్, మమతాలకు కమిటీ వారు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష ృణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు,శ్రీనివాస చార్యులు,యరగాని గురవయ్య ,తీపిరిశెట్టి హరీష్ కుమార్,సురభి సైదులు,నరసమ్మ, నాగమణి,కన్నమ్మ, ఆలయ సిబ్బంది కిరణ్ గౌడ్, రమేష్, ఉపేందర్,భక్తులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్

*మిర్యాలగూడ. అక్టోబర్ 10 ప్రభాతవార్త*



ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించొద్దని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అగ్రికల్చర్ అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. త్వరలో ఖరీఫ్ పంట కోతలు ప్రారంభం కానున్నందున ధాన్యం దిగుబడులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. అదే విదంగా మిల్లర్లు రైతులకు మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం నిల్వలు పేరుకు పోకుండా వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ రైతులకు అండగా ఉండాలని అదేశించారు. ఈ సమావేశంలో అధ్యక్ష కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బోగవెల్లి వెంకటరమణ చౌదరి, ఇంచార్జ్ ఏ డి ఏ ధీరావత్ సైదా నాయక్, వివిధ మండలాల వ్యవసాయ అధికారులు, ఏ ఈ ఓ లు షఫీ, అజ్మీర సైదులు నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుంది

జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి రూరల్ అక్టోబర్ 10 ప్రభాతవార్త:*



వివిధ సమస్యల పై ప్రజల అర్జీలు ఇచ్చేందుకు ఈ నెల 13వ తేదీన నిర్వ హించే ప్రజావాణి కార్యక్రమం యధా విధిగా నిర్వహించడం జరు గుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి ,వివిధ సమస్యల పై ఫిర్యాదులు ఇచ్చేందుకు రావొచ్చని తెలిపారు.

## చీఫ్ జస్టిస్ చేతుల మీదుగా జిల్లా నూతన కోర్టు భూమి పూజ

*భువనగిరి రూరల్ అక్టోబర్ 10 ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నేడు నూతనంగా నిర్మిస్తున్న జిల్లాకోర్టు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చీఫ్ జస్టిస్ ఆపరేశ్ కుమార్ సింగ్ తోపాటు జస్టిస్ సారత్, జస్టిస్ కే లక్ష ృణ్, జస్టిస్ సుజన కలసి కం, జస్టిస్ వాకిటి రామకృష్ణారెడ్డి లు హాజరవుతుండగా, జిల్లా న్యాయ సేవ సంస్థ అధ్యక్షులు, ప్రధాన న్యాయమూర్తి జయరాజు, ప్రధాన కార్యదర్శి, బాగా అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొంటారు. అనంతరం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి



**రాజాపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**

బీసీల మనోభావాలు దెబ్బతి నెల ప్రవర్తిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే విధంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని రాజపేట మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ కోరారు. శుక్రవారం రాజాపేట లో బీసీల నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్న సందర్భంగా మాట్లాడారు. బీసీల న్యాయమైన డిమాండును అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ రాజకీయ లబ్ధి చేకూరేలా వ్యవహరిస్తుందని, నోటికాడి బుక్కను ఎత్తగొట్టి బీసీల రాజకీయ జీవితాలతో ఆటలాడుతున్నారని విమర్శించారు. బీసీలందరూ రేవంత్ రెడ్డి ప్రభుత్వ డ్రామాను గమనిస్తున్నారని ఆయన అన్నారు. రాజకీయంగా వెనుకబడిన బీసీలకు మరోసారి మోసం చేసి కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమను రేవంత్ రెడ్డి ద్వారా నిరూపించారని ఆరోపించారు.

## మైపతి అరుణ్ పై చర్యలు తీసుకోవాలి

**తుర్కపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**

మైపతి అరుణ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లంబడి హక్కుల



పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా సంతోష్ నాయక్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో లంబడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు మాలోతు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో తుర్కపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలంగా లంబాడి, కోయ, గుండుల మధ్య జరుగుతున్న వివాదంలో భాగంగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ యావత్ లంబాడు జాతిని కించపరిచి, లంబాడీల యొక్క ఆత్మగౌరవం మీద లంబాడీల అస్తిత్వం మీద అనుచిత వ్యాఖ్యలతో దుర్భాషలాడిన అరుణ్ పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మోహన్ నాయక్ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్ పాల్గొన్నారు.

## కొలనుపాకలో పోషణ మాసం కార్యక్రమం

**ఆలేరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**



పోషణ మాసం కార్యక్రమాల లో భాగంగా శుక్రవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడీపీవో రేఖల స్వరాజ్యం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు సమతుల ఆహారం తీసుకోవడంతో పాటు చక్కెర, నూనెల వినియోగాన్ని తగ్గించుకోవాలని. పోషకాహారం వల్ల తల్లి, శిశువు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఉమారాణి, రమణ కుమారి, జంగమ్మ, జ్యోతి అంగన్వాడీ టీచర్లు, తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచ గుడ్డు దినోత్సవం



**రాజాపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**

ప్రపంచ గుడ్డు దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాజాపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ యం. చంద్రారెడ్డి మొదట విద్యార్థలు, ఉపాధ్యాయులు చేత ప్రపంచ గుడ్డు దినోత్సవం ప్రతిజ్ఞ చేయించి, గ్రుడ్డులో ఉన్న పోషక విలువలు ముఖ్యంగా గుడ్డు లోని తెల్లని భాగం లోని మాంస కృత్తులు, శరీర అభివృద్ధి కి, వ్యాధి నిరోధకశక్తి పెరిగి ఎలాంటి జబ్బులు రాకుండా కాపాడుతుంది, పచ్చ సోనలో గుండె నుఆరోగ్యం గా ఉంచే ఒమేగా ఫ్యాట్టి ఆమ్లం, కంటి చూపు మంచిగా ఉంచే విటమిన్ ఏ, ఎముకలు పెరుగుదలకు ఉపయోగపడే విటమిన్ డి, జింక్, ఐరన్, సేలెనియం ఉంటాయన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్, పి. సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ వెనుప్రసాద్, పి, నాగరాజు పశు వైద్య సిబ్బంది తిప్పర్తి. శ్రీకాంత్, నంద కృష్ణ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లపై కుట్ర చేసి ఎన్నికలపై స్టే కు బిజెపి, బిఆర్ఎస్ కారణం: కాంగ్రెస్

**రాజాపేట, అక్టోబర్10, ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుండగా, బిజెపి బీఆర్ఎస్ పార్టీలు ఎన్నికలపై స్టే ఇవ్వడానికి కారకులయ్యారని రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ విమర్శించారు. శుక్రవారం రాజాపేట లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీలు ఎన్నికుట్రలు చేసినా 42 బీసీల రిజర్వేషన్ తోనే ఎన్నికలు జరుగుతాయని, ఎవరు అధైర్యపడవద్దని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాడొత్ విఠల్ నాయక్, రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, నమిల కేదారి గౌడ్, బొంత సుధాకర్, గౌర బక్కయ్య, రాంజీ నాయక్, శ్రీకాంత్, గొల్లన స్వామి తదితరులున్నారు.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**ఆలేరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**



ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఆలేరు మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆర్టీఐ వారోత్సవాల వేడుకలు పురస్కరించుకొని, శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. ప్రతి పౌరుడు తన హక్కును తెలుసుకొని ప్రజాసేవ వ్యవస్థలో పారదర్శకత ను తీసుకురావడం ఆర్. టి. ఐ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మేనజర్ జగన్ మోహన్, బాల కుమార్, పరమేశ్వర్, యాదగిరి, వార్డు అధికారి లు, ఆర్సిలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక

**తుర్కపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి విద్యార్థులకు జిల్లా కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల అండర్ 19 స్కూల్ గేమ్స్ కబడ్డీ గేమ్ లో తుర్కపల్లి మండలం మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థిని దాసారం రాధిక ఇంటర్ సెకండ్ ఇయర్ సిఇసి విద్యార్థిని రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు మోడల్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు పల్లె రమేష్ రెడ్డి తెలిపారు. ఈనెల 10,11,12 తేదీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్ లో జరుగు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపల్ అంబటి శోభారాణి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. రాబోవు కాలంలో మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాంతులు తీసుకురావాలని కోరారు.

# రూ. 20ల బీమాతో రూ. 2 లక్షల సాయం

**ఆ కూలీలకు కొండంత అండ.**
**పీ ఎం ఎస్ బీ వై పేరుతో కొత్త పథకం**
**18 నుంచి 70 ఏళ్ల లోపు వారికి అవకాశం.100 శాతం కూలీలు ఈ బీమా పథకానికి అర్హులే.**

***ఏన్మా్యరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :***


ఉపాధి హామీ పథకం (మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం) ఫిబ్ర వరి 2, 2006న ప్రారంభమైంది. భారత పార్లమెంట్ వి చట్టాన్ని ఆగస్టు 2005లో ఆ మోదించింది. మరియు ఇది అమల్లోకి వచ్చింది. అక్టోబర్ 2, 2009న ఈ పథకం పే రును ఎన్ఆర్ఈజీఏ నుండి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథ కంగా మార్చారు. గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద కు టుంబాలకు ఆర్థిక భద్రత క ల్పించడం..వలసలను తగ్గించడం.. మరియు గ్రామీణ మోలిక సదుపాయాలను అ భివృద్ధి చేయడం..దీని కింద నైపుణ్యం అవసరం లేని పని చేయడానికి సిద్ధంగా ఉ న్న ప్రతి గ్రామీణ కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం వందరోజుల పని కల్పించబడుతుంది. ఈ పని ద్వారా వచ్చిన కూలీలకు జీ వనోపాధి మెరుగుపడు తుంది. రెక్కాడితే డొక్కాడని పేద కుటుంబాలకు మరో కొత్త పథకం అందుబాటులోకి వస్తోం ది. గ్రామీణ ప్రాంతాలలో వలసలు అరికట్టడమే ల క్ష్యంగా కేంద్ర ప్రభుత్వం మ హాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తుంది. పల్లె వాసులకు వ్యవసాయ పనులు లేని సమయంలో స్థానికంగా ఉపాధిని కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఈ పథకంతో గ్రామీణ ప్రాంతాల లోని వారందరికీ ఉపాధి దొరుకుతుంది. సాధారణ రోజుల్లో వ్యవసాయ పనులకు వెళుతూ.. మహాత్మా గాంధీ జాతీ య ఉపాధి హామీ పని పెట్టినప్పుడు ఆ పనులకు వె ళ్లడం వల్ల సంవత్సరం పొ డవునా పని దొరికినట్లు అవుతుంది. ఈ పనులకు వెళ్లిన కుటుంబం ఆ ఏడాది పను లకు సంబంధించి వేల రూపాయలను సంపాదిస్తుంది. అయితే దురదృష్టవశాత్తు ప ని ప్రదేశాలలో పనిచేసే ఎవరికైనా ప్రమాదం జరిగితే అక్క డే సాయం అందేది. కానీ ఆ సాయం బాధితులకు ఏమాత్రం సరిపోయేది కాదు. మ హాత్మా గాంధీ జాతీయ ఉ పాధి హామీ పథకం కూలీలకు.. ప్రధానమంత్రి సురక్ష బీ మా యోజన(పీ ఎం ఎస్ బీ వై ) పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ పథకం ద్వారా వచ్చే పరిహారమే కాకుండా అ దనంగా పరిహారం అందనుంది. కేవలం 20 రూపాయ ల బీమాకే



కూలీ మృతి చెంది న..శాశ్వత వైకల్యం పొందిన 2. లక్షల రూపాయల సా యం అందుతుందన్న విషయ ము గ్రామస్థాయిలో అందరికీ తెలిసేలా ప్రచారం చేయా లని కేంద్రం రాష్ట్రాలకు ఆదేశాలు ఇచ్చింది. ఈజీఎస్ తో పాటు పీఎం ఎస్ బీ వై ద్వా రా అంతే సహాయం కూలీల కు అదనంగా ప్రయోజనం తీసుకురానుంది. 18 ఏళ్ల నుంచి..70 ఏళ్లలోపు ఉన్నవా రు ఉపాధి కూలీలు దరఖాస్తుకు ఇక్కడ అర్హులు. పోస్ట్ ఆఫీస్.. ప్రభుత్వ రంగ బ్యాం కుల్లో ఖాతాలు ఉన్న కూలీలు రూ. 20లు చెల్లించి ఈ పథకంలో నమోదు చేసుకో వాలి. అయితే ఈ పథకం పై చాలా మంది కూలీలకు అవగాహన అనేది లేదు. కనీసం అ క్కడ ఫీల్డ్ అసిస్టెంట్ గా ఉండే వాళ్లు కూడా ఈ విషయాన్ని కూలీలకు తెలియజే యడం లేదు. వచ్చే బీమా వాటా దనం తక్కువైన తెలి యక చాలామంది చెల్లించడం లేదు. దీంతో ఉపాధి హామీ సిబ్బంది అవగాహన కల్పి స్తూ భీమా ఇప్పుడిప్పుడే చే యిస్తున్నారు. అనుకోని సంఘటనలతో కూలీ మృతి చెందిన.. శాశ్వత వైకల్యం పొం దిన 2. లక్షలు రూపాయలు సహాయం ఆ కుటుంబానికి అందుతుంది. అలాగే పాక్షి క వైకల్యం సంభవించిన లక్ష రూపాయలు పరిహార ము వారికి అంద నుంది. ఈ పథక ముతో ప్రమాదాలు జరిగిన సమయంలో కూలీల కు భరోసా అనేది దక్కుతుంది. ఆ ప్రమాదం మాత్రం కేవలం పని జరిగిన ప్రదేశంలో నే జరిగితేనే బీమాకు అర్హులుగా కేంద్రం ప్రకటించింది. ఈ ఏడాది కేంద్రం 12 లక్షల పని దినాలు కేటాయించింది. వాటి లో ఇప్పటికే 10 లక్షల పని దినాలు పూర్తయ్యా యి. కార్డులో లక్షలాదిమంది నమో దు అయినప్పటికీ 50 శాతం మాత్రమే జనాలు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఆర్థికంగా లబ్ధి పొందుతున్నారు.

## ఉరుమడ్లలో పోషణ మాసోత్సవం

**చిట్యాల రూరల్, అక్టోబర్ , ప్రభాతవార్త :**




చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీయస్ ఆధ్వర్యంలో పోషణామాసోత్సవంను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులకు, బాలింతలకు, కిషోర బాలికలకు పోషకాహార పదార్థాలపై ఐసీడీయస్ సిబ్బంది అవగాహన కల్పించారు. అనంతరం పోషణమాసం ప్రతిజ్ఞ చేయించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను. పోషకాహార పదార్థాలను వివరించారు. ఈకార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్వైజర్ సునీత హాజరై మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు తప్పనిసరిగా పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు ప్రతిరోజూ పండ్లు, పాలు, గుడ్లు, ఆకుకూరలు, మొలకెత్తిన గింజలు వంటి ఐరన్ మరియు విటమిన్లతో సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా అందించే 'బాలామృతం' ఆహారాన్ని పిల్లలకు వినియోగించాలని, గర్భిణీలు మరియు బాలింతలు 'ఆరోగ్యలక్ష్మి భోజనం' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కిశోర బాలికలు ఎదుగుదల దశలో ఉండటంతో ఐరన్, కాల్షియం ఉన్న పౌష్టిక ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. రక్తహీనత రాకుండా ఉండేందుకు పల్లీ పట్టీలు, నువ్వుల ఉండలు వంటి ఆహార పదార్థాలు తీసుకోవాలని, ప్రతిరోజూ రాగి జావ వంటి పౌష్టికాహారం అలవాటు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్హెచ్పీ ఆర్. మాధవి, ఏఎన్ఎమ్ రెబిక, అంగన్వాడీ టీచర్లు అంజమ్మ, లలిత, ధనమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థినిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**కట్టంగూర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త,**



ఉపాధ్యాయులు పదవ తరగతి చదివే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. శుక్రవారం మండలంలోని చెరువు అన్నారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో అమలవుతున్న లక్ష్య కార్యక్రమాన్ని, గుణాత్మక విద్య అమలుపై సమీక్ష నిర్వహించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల పాఠ్యపుస్తకాలను చదివించి వారి పఠనా సామర్థ్యాన్ని పరిశీలిం చారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకొని వారి సందేహాలను నివృత్తి చేసి వారు విద్యలో ముందుకు వెళ్లే విధంగా కృషి చేయాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలో అమలవుతున్న ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమాన్ని తనిఖీ చేసి, విద్యార్థుల నేర్చుకునే స్థాయిని అంచనా వేశారు. ఆయన వెంట మండల విద్యాధికారి అంబటి అంజయ్య, ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కందాళ రమ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఘనపురం భీమయ్య , ఉపాధ్యాయులు తడకమళ్ళ శ్రీనివాస్, వాలుగొండ నరహరి, పుల్లయ్య, నగేష్ ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్

**ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ 10** కేతేపల్లి మండలం భీమవరం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెరుమాళ్ళ అనిల్ సమీప బంధువైన ప్రధాన కార్యక్రమ మహోత్సవంలోపాల్గొని నూతన వధువును ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్, మాజీ ఎంపీటీసీ బడుగుల రవీందర్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేరెడ్డి ప్రవీణ్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు అంజన్ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు మాచర్ల కిరణ్ ,వంటిపాక నక్షత్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఏకాగ్రత పెరుగుతుంది

**యోగ గురువు మాదగాని శంకరయ్య**





**చిట్యాల రూరల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** యోగ అనేది శ్వాస నియంత్రణ, శారీరక భంగిమలు మరియు ధ్యానంతో కూడిన ఒక అభ్యాసమని, ఇది ఆధునిక జీవన విధానంలో ఏర్పడే ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా శారీరక బలం, సమతుల్యతను పెంచుతుందని యోగ గురువు మాదగాని శంకరయ్య అన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయన యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు యోగా ప్రాముఖ్యత వివరించారు. ఆసనాలు సాధన చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యోగ సాధనతో సంకల్ప బలం, ఏకాగ్రత పెరుగుతుందని దీంతో చదువులోనూ రాణించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు పెరుమాళ్ల ఆనంద్ మాట్లాడుతూ యోగా గురువు శంకరయ్య పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు ఆరోగ్య అంశాలపై అవగాహన మాత్రమే కాకుండా చదువుపై ఆసక్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ప్రేరణాత్మకంగా దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఆయనను ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించి, పాఠశాల విద్యార్థులు విహారయాత్ర అనుభవాలతో రాసిన పుస్తకాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. చంద్రయ్య, హనీష్ ఫాతిమా, ఎ. నరసింహ, పెంటయ్య, విద్యార్థులు సిరిపంగి జ్ఞానేశ్వరి, రాచకొండ ప్రణవి, కొమ్ము అనూష, బూరుగు పూజిత, అనుమాల శ్రావణి, హరిదీప్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి కస్తూరి ఫౌండేషన్ సహకారం

**కట్టంగూర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త,**




కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ శుక్రవారం కట్టంగూర్ మండలం పరిధిలోని యరసానిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలకు పాఠశాల అభివృద్ధి దిశగా విలు వైన సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు రూ.25వేల విలువైన సౌండ్ సిస్టమ్, జాతీయ నాయకుల చిత్రపటాలుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింత యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు అవసర మైన మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కస్తూరి ఫౌండేషన్ చూపిస్తున్న చొరవ ప్రశంసనీయం అని తెలిపారు. ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సేవా మనసు, విద్య పట్ల ఉన్న నిబద్ధత ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుం దని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా య బృందం, గ్రామ పెద్దలు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు కస్తూరి ఫౌండేషన్, ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వారి సహకారం భవిష్యత్తులో మరెన్నో ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తరాల పరమేష్ యాదవ్ ఇతరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

**కట్టంగూర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త,**




ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అంబటి అంజయ్య పాల్గొని మాట్లాడుతూ మానసిక సమస్యలను చిన్నచూపు చూడకుండా సరైన చికిత్స పొందటం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు రెడ్డిపల్లి సాగర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివ, సహాయ కార్యదర్శి బసవోజు వినోద్, మంగదుడ్ల శ్రీనివాస్, రాపోలు వెంకటేశ్వర్లు. కడవేరు మల్లికార్జున్. ఉపాధ్యాయులు కొంక ఆంటోని, విఠల్, అబ్దుల్లఫార్, చిన్ని శ్రీనివాస్ ఉన్నారు

## సమాచార హక్కు చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించాలి

**ఆర్డిఓ**




**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 10** 2005 సంవత్సరంలో ఏర్పడిన సమాచార హక్కు ఇప్పటికీ 20 సంవత్సరాలు గడిచినా పౌరులకు ఇంకా సమాచార హక్కుపై సరైన అవగాహనా లేదని నల్లగొండ జిల్లా ఆర్డిఓ అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం సమాచార హక్కు చట్టవారోత్సవాల ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కును ఇంకా ముందుకు తీసుకు వెళ్ళాలనే ఉద్దేశముతో ప్రభుత్వం 5/10/2025 నుండి 12/10/2025 వరకు సమాచార హక్కు చట్ట వారోత్సవాలు నిర్వహించడం జరిగింది అని, ఇవి ప్రతి సంవత్సరము నిర్వహించడం జరుగుతుంది అన్నారు. శుక్రవారం నార్కట్పల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో నార్కట్పల్లి మండలంలోని వివిధ సమాచార హక్కు గ్రూపుల సమూహంలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లకు, సమాచార హక్కు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. సమాచారం కోసం వేసిన వివిధ అప్లికేషన్లకు సకాలంలో సమాచారం అందించాలని పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లకు తెలియ చేయడం జరిగింది. సమాచార హక్కు కార్యకర్తలు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి వివిధ సమస్యలపై పోరాడాలని, స్వచ్ఛందంగా సమాచారం అందరికీ అందేలా చూడాలని చెప్పారు. ఈ సందర్భంగా మండలంలోని సమాచార హక్కు వివిధ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## నకిరేకల్ రోడ్డు ప్రమాదం ఒకరి మృతి

**ప్రభాతవార్త నకిరేకల్ అక్టోబర్ 10**

నకిరేకల్ పట్టణంలో పద్మ నగర్ కాలనీ నేషనల్ హైవే రోడ్డు పై ప్రమాదం జరిగింది. బైక్ పై వెళుతున్న ఇద్దరు వ్యక్తులు రోడ్డు క్రాస్ చేస్తున్న సమయంలో హైదరాబాద్ నుంచి వస్తున్న ట్యాంకర్ ను ఢీ కొట్టినారు. ప్రమాదంలో శానాల విక్రం రెడ్డి అక్కడికి అక్కడే మృతి చెందినాడు. తీవ్ర గాయాలతో మరొక వ్యక్తిని స్థానికులు నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ జరుపుతున్నారు.

